ప్రజాశక్తి
బుధవారం 2 ఆగస్టు 2023
శ్రీకాకుళం

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

మున్సిపల్ కార్మికుల ముట్టడి

- 15 నుంచి నిరవధిక సమ్మె
- ఆప్కాస్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి
- 7న కలెక్టరేట్ ముట్టడి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు
- మున్సిపల్ కార్యాలయాలను ముట్టడించిన కార్మికులు
- 132 మంది కార్మికుల అరెస్టు

శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

ఆమదాలవలసలో కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం

మున్సిపల్ ఆప్కాస్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం దశలవారీ ఆందోళనలో భాగంగా ఈనెల 7వ తేదీన కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. అప్పటికీ స్పందన లేకుంటే ఈనెల 15 నుంచి నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఫెడరేషన్ ఆధ్వర్యాన శ్రీకాకుళం నగరపాలక సంస్థ, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయాలను మున్సిపల్ కార్మికులు ముట్టడించారు. 132 మంది కార్మికులను అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున చేరుకున్న పారిశుధ్య, ఇంజినీరింగ్, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు కార్యాలయం వద్ద బైఠాయించారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ఉద్యోగులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు అరెస్టులకు ప్రయత్నించగా, కార్మికులు ప్రతిఘటించారు. తేజేశ్వరరావు, బలరాంతో పాటు ఫెడరేషన్ నగర అధ్యక్షులు ఎ.గణేష్‌తో పాటు 87 మందిని బలవంతంగా అరెస్టు చేసి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. అరెస్టుకు ముందు కార్మికులనుద్దేశించి తేజేశ్వరరావు, బలరాం మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో, పాదయాత్రలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలను అధికారంలోకొచ్చాక నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.

మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేసి రెండు వేల మంది స్వీపర్లను తొలగించి, వారికి ఉపాధి లేకుండా చేశారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ప్రతినెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు రిస్కు, హెల్త్ అలవెన్స్, పంచాయతీ కార్మికులకు హెల్త్ అలవెన్స్, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు కళ్యాణరాజు, ఎ.రాము, డి.చిట్టిబాబు, ఆకుల.మోహన్, ఎ.జనార్థన్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో 15 మంది అరెస్టు

ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయాన్ని కార్మికులు ముట్టడించారు. కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పట్టణాధ్యక్షులు సంతోష్ కుమార్‌తో పాటు 15 మందిని పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. అరెస్టయిన వారిలో ఫెడరేషన్ నాయకులు జె.వాసు, ఎన్.రాజేష్, జె.శ్రీనివాస్, కె.ఈశ్వరరావు, కె.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలాసలో 30 మంది అరెస్టు

పలాస - కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు, ఉద్యోగులను కార్యాలయంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఫెడరేషన్ నాయకులు సిహెచ్.మురుగన్, ఎం.రవి, ఎస్.రమేష్, త్రివేణి, జానకితో పాటు 30 మందిని అరెస్టు చేసి కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని విడుదల చేశారు.

ఇచ్ఛాపురంలో...

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన కార్మికులు ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. కార్యాలయంలోకి ఉద్యోగులను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఉద్యోగులను లోపలకు పంపించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.రమేష్ కుమార్ పట్నాయక్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా పక్షమే పత్రికల లక్ష్యం కావాలి

- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
- ఘనంగా ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ వేడుకలు
- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పొందూరు

ప్రభుతాన్ని పాలించేదెవరైనా పత్రికలు మాత్రం ప్రజా పక్షమే వహించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఎచ్చెర్ల మండలం కుశాలపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సభ, ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పత్రికలపై ఉందని, దాన్ని ప్రజాశక్తి నెరవేరుస్తోందని ప్రశంసించారు. వెనుకబడిన జిల్లాగా ఉన్న శ్రీకాకుళం అభివృద్ధి ఒక్క అధికార యంత్రాంగంతోనే సాధ్యం కాదని, పత్రికల భాగస్వామ్యమూ అవసరమన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసి పనుల్లోకి వెళ్లడం వంటి సమస్యలున్నాయని వాటితో యుద్ధం చేయాలంటే ప్రభుత్వం, అధికార యంత్రాంగంతో పాటు మీడియా సాయం ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో మూల స్తంభంగా ఉన్న మీడియా కీలకపాత్ర పోషించాల్సి ఉందన్నారు. మంచైనా, చెడైనా ప్రజలకు వాస్తవాలను వివరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై వార్తలు రాయడంతో పాటు ప్రజాశక్తి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడంతో పాటు పత్రికా రంగంలో మంచి బాటలు వేయడంతో మరింత బాధ్యతగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సి.యతిరాజు మాట్లాడుతూ శ్రీకాకుళాన్ని వెనుకబడిన జిల్లాగా కాకుండా రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తున్న ప్రజాశక్తిని అంతా ఆదరించాలని కోరారు. డిపిఆర్ఒ బాలమాన్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతు, కార్మిక, పీడిత వర్గం కష్టాలకు అండగా ఉండాలనే లక్ష్యంతోనే ప్రజాశక్తి ఏర్పాటైందని చెప్పారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజాశక్తి తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. పత్రిక మరింత అభివృద్ధి పథంలో కొనసాగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రజల సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, వాటిని పరిష్కరించడంలో ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషిస్తోందని ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు అన్నారు. ప్రజాశక్తి ప్రస్థానాన్ని వివరించారు. సామాజిక బాధ్యతగా ప్రజాశక్తి చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. స్టాఫ్ రిపోర్టర్ టి.భీమారావు అధ్యక్షత వహించిన సభలో డెస్క్ ఇన్‌ఛార్జి జి.లక్ష్మణరావు ఆహ్వానం పలకగా, యాడ్స్ ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్‌డిఒ బి.శాంతి, జెమ్స్ అసిస్టెంట్ మేనేజర్ ఎం.సింహాచలం, కోమలి డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ రేఖ, జెమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో గైనకాలజిస్టులు, నేత్ర, గుండె, జనరల్ ఫిజీషియన్ వైద్యులు తమ సేవలను అందించారు. బిపి, సుగర్, ఇసిజి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. కోమలి డెంటల్ క్లినిక్ ఆధ్వర్యాన దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కుశాలపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెలాఖరుకు గృహాలు పూర్తి

గృహనిర్మాణ సంస్థ పీడీ గణపతి

ప్రజాశక్తి - పలాస

ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన గృహాలను ఈనెలాఖరు నాటికి పూర్తి చేసి, సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తున్నట్లు గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్.గణపతి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురంలో జగనన్న లేఅవుట్‌ను మంగళవారం పరిశీలించారు. లేఅవుట్‌లో మురుగు కాలువలు, సిసి రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికను సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 834 జగనన్న లేఅవుట్లలో 38,866, సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం 36,974 గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. జగనన్న లేఅవుట్లలో 5,117, సొంత స్థలాల్లో 23,550 గృహాలను పూర్తి చేసినట్లు చెప్పారు.

శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల, పలాస, టెక్కలి, నరసన్నపేట మండలాల్లో తొలి విడతగా 33 జగనన్న లేఅవుట్ల వద్ద సింహద్వారం నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. 20 అడుగుల వెడల్పులో ఉన్న సింహద్వారానికి సుమారు రూ.4.15 లక్షలు, 30 అడుగుల వెడల్పులో ఉన్న సింహద్వారానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. 25 ఇళ్లు పైబడి ఉన్న లేఅవుట్లకు మాత్రమే సింహద్వారం మంజూరు చేశామన్నారు. ఆయన వెంట పలాస హౌసింగ్ డిఇఇ రెడ్డి అనంతరావు, హౌసింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కాలినడకన కొండపైకి వెళ్తున్న జెసి నవీన్

కొండ ఎక్కి సమస్యలు తెలుసుకుని...

- నాలుగు కిలోమీటర్లు కాలినడకన వెళ్లిన జెసి
- గిరిజనుల సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజాశక్తి - మెళియాపుట్టి

రేషన్ సరుకులు అందక మండలంలోని కేరాసింగి గ్రామానికి చెందిన గిరిజనులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అక్కడి పరిస్థితులను తెలుసుకునేందుకు మంగళవారం కొండ ఎక్కారు. రహదారి సౌకర్యం లేని కొండపై ఉన్న ఆ గ్రామాన్ని చేరుకునేందుకు నాలుగు కిలోమీటర్లు కాలినకడన వెళ్లారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రహదారి సౌకర్యం లేక రేషన్ కోసం ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించిన ఆయన, ట్రాక్టర్ ద్వారా కొండపై ఉన్న గిరిజన గ్రామాలకు సరుకులను అందించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న కారణంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకే నెలకు ఇవ్వాలని సూచించారు. కొండపైన మినీ గొడౌన్‌ను ఏర్పాటు చేసి, గిరిజనులకు అవసరమైన రేషన్ బియ్యం వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారి సమస్యపై పట్టించుకునే వారు లేరని జెసి ఎదుట గిరిజనులు వాపోయారు. ఏటా వర్షాలు వచ్చే సమయంలో రోడ్డు పనులు ప్రారంభించి బిల్లులు చేసుకుంటున్నారని, రోడ్డు మాత్రం వేయడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇకపై అటువంటి పరిస్థితి ఉండదని జెసి చెప్పారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని రహదారి పూర్తయ్యే వరకు విడిచిపెట్టేది లేదని భరోసానిచ్చారు. ఐటిడిఎ పిఒతో మాట్లాడి రహదారి పనులు వేగవంతం చేస్తామన్నారు. నెట్‌వర్క్ లేకపోవడంతో బయోమెట్రిక్‌కు ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు చెప్పారు. బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరయ్యాయని... రెండు, మూడు నెలల్లో ఆ సమస్య కూడా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరావు, తహశీల్దార్ పి.సరోజని, ఆర్ఐ వెంకటరావు, ఎఒ దానకర్ణుడు, విఆర్ఒలు, కార్యదర్శులు ఉన్నారు.

ఎసిబికి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ

రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన గౌరీశంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎసిబి వలలో అవినీతి చేప చిక్కింది. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గౌరీశంకర్ రూ.20 వేలు తీసుకుంటూ అధికారులకు మంగళవారం పట్టుబడ్డారు. ఎసిబి అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం శ్రీకాకుళం నగరంలోని హడ్కోకాలనీ సమీపంలోని భారతీనగర్‌కు చెందిన ఒక బాధితుడు తన ఖాళీ స్థలానికి సంబంధించిన ట్యాక్స్‌ను ప్రాసెస్ చేయడానికి ఆర్ఐను కలిశారు. పని జరగడానికి రూ.30 వేలు లంచాన్ని గౌరీశంకర్ డిమాండ్ చేయగా, రూ.20 వేలు ఇచ్చేందుకు బాధితుడు అంగీకరించాడు. డబ్బులు సిద్ధం చేసి ఆర్ఐకి కబురు పంపారు. రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి ఎసిబి కోర్టులో బుధవారం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఎసిబి 1400కు వచ్చిన ఫోన్ కాల్ ఆధారంగా డిజిపి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు చెప్పారు. దాడుల్లో సిఐలు భాస్కర్, హరి, ఎస్ఐలు శాంతారావు, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆగ్రహం
- నలుగురు వైద్యులు, డిపిహెచ్‌ఎన్‌కు షోకాజ్ నోటీసులు
- టెక్కలి డిప్యూటీ డిఎంహెచ్ఒ పలాసకు బదిలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్యారోగ్యశాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. లక్ష్యాలను పూర్తి చేయడంలో సాకులు వెతకడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎన్‌సిడి సర్వే, బిపి, షుగర్ చికిత్సల ఆన్‌లైన్ నమోదులో నిర్లక్ష్యంగా ఉన్నారంటూ గంగువాడ, చొర్లంగి, మాకివలస, సింగుపురం వైద్యులకు, డిపిహెచ్‌ఎన్ శైలజకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. టెక్కలి డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మీతులసిని పలాస డివిజన్‌కు బదిలీ చేయాలని ఆదేశించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి సి.పి శ్రీదేవిని సెలవుపై వెళ్లిపోవాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ కోఆర్డినేటర్ లింగరాజు పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిభ కనబరిచిన కింతలి, తొగరాం పిహెచ్‌సి వైద్యాధికారులను అభినందించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నారు.

హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రసవానికి ఏడు రోజుల ముందే సిహెచ్‌సిలో, ఏరియా ఆసత్రిలో చేర్పించాలని చెప్పారు. మలేరియా, డెంగీ, చికున్‌గున్యాపై వాలంటీర్ల సహకారంతో శతశాతం ఫీవర్ సర్వే చేయించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, ఎడిఎంహెచ్ ఎన్.అనురాధ, డిఐఒ ఆర్.వి.ఎస్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఒ లక్ష్మీతులసి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త పి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు నిర్వాసితుల పెండింగ్ పరిహారంపై విచారణ

ప్రజాశక్తి - నౌపడ

మూలపేటలో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

సంతబొమ్మాళి మండలం మూలపేటలో పెండింగ్‌లో ఉన్న 36 పిడిఎఫ్ (ప్రాజెక్ట్ డిస్ప్లేస్ ఫ్యామిలీ)పై టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. పోర్టు నిర్వాసితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. పోలీసు బందోబస్తు నడుమ ఇంటింటికీ వెళ్లి బాధిత పిడిఎఫ్ కుటుంబాలతో సబ్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు మాట్లాడారు. మూలపేటలో సొంత ఇళ్లు ఉన్నాయా?, ఎప్పట్నుంచి గ్రామంలో నివసిస్తున్నారు?, గ్రామాన్ని విడిచి ఎందుకు వలస వెళ్లాల్సి వచ్చింది? ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆధార్, రేషన్‌కార్డులను పరిశీలించారు. ఉపాధి లేకపోవడం, పిల్లలు చదువుల కోసం ఇతర గ్రామాలకు వలస వెళ్లిపోవాల్సి వచ్చిందని పలువురు గ్రామస్తులు చెప్పారు. గ్రామంలో సొంత ఇళ్లు, భూములు ఉన్నాయని, వీటి కోసం ఏటా ఇక్కడకు వచ్చి నెలల పాటు గ్రామంలో ఉంటున్నామని తెలిపారు. వీటన్నింటినీ పరిశీలించి అందరికి న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హామీనిచ్చారు. టెక్కలి డిఎస్‌పి బాలచంద్రారెడ్డి ఆధ్వర్యాన టెక్కలి సిఐ చంద్రమౌళి, టెక్కలి, సంతబొమ్మాళి, నౌపడ, కోటబొమ్మాళి, నందిగాం ఎస్ఐలు, పోలీసు సిబ్బంది భారీ సంఖ్యలో బందోబస్తు నిర్వహించారు. పోలీసు బలగాల మధ్య సబ్ కలెక్టర్ పర్యటన చేపట్టి 36 పెండింగ్ పిడిఎఫ్ కుటుంబాల విచారణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.

నేటి నుంచి డిపార్ట్‌మెంట్ పరీక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల రెండు నుంచి 7వ తేదీ వరకు శాఖాపరమైన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ తెలిపారు. పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎపిపిఎస్‌సి ఆధ్వర్యాన పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు ఎచ్చెర్లలోని శ్రీశివాని ఇంజినీరింగ్ కళాశాల, శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు 1,511 మంది ఉద్యోగులు హాజరు కానున్నట్లు వివరించారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం మూడు నుంచి ఐదు గంటల వరకు ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుందన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం మూడు నుంచి ఆరు గంటల వరకు ఉంటుందని, డిస్క్రిప్టివ్ టైప్‌లో ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు సరిపడా ఆర్‌టిసి బస్సులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటిని ఏర్పాటు చేయాలని, ఎవరికి అప్పగించిన విధులను వారు బాధ్యతతో నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు దృష్టిసారించాలన్నారు. సర్వీస్ రూల్స్ పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. సమావేశంలో ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ బి.సిహెచ్ కుమార్‌రాజా, సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్, ఎఎస్‌పి జె.తిప్పేస్వామి, వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్‌ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'లో 6.76 లక్షల కుటుంబాల సర్వే

- జిల్లాలో 3,27,343 ధ్రువపత్రాలు పంపిణీ
- రాష్ట్రంలోనే జిల్లా మూడో స్థానం
- జనం నుంచి విశేష స్పందన
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ద్వారా జిల్లాలో 6,75,707 కుటుంబాలను సర్వే చేశామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 7,33,037 కుటుంబాలు ఉండగా, అందులో 92 శాతం మేర సర్వే పూర్తి చేశామని చెప్పారు. సర్వే సమయంలో ఇళ్లలో ఎవరూ అందుబాటులో ఉండకపోవడం, వలసలు వంటి కారణాలతో మిగిలిన ఎనిమిది శాతం సర్వే చేయలేకపోయామని తెలిపారు. జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 732 సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అవసరమైన ధ్రువపత్రాల కోసం సర్వే చేశారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అందించామన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా 3,04,023 ధ్రువపత్రాలు, 19705 మందికి ఆధార్, పౌరసరఫరాల శాఖ ద్వారా 2,392 మందికి ప్రయోజనం చేకూరిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 527, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా 314, వ్యవసాయశాఖ ద్వారా 162 మందికి అవసరమైన సర్టిఫికేట్లను అందించామని వివరించారు. రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ ద్వారా 116 మందికి, గ్రామీణాభివృద్ధి శాఖ 70, మున్సిపాలిటీలు 19, కార్మిక శాఖ ద్వారా ఆరుగురికి, ఇపిడిసిఎల్ ద్వారా ఐదుగురికి, పోలీసు శాఖ ద్వారా నలుగురికి ధ్రువపత్రాలు జారీ చేశామని చెప్పారు. సాధారణంగా పలురకాల ధ్రువపత్రాల జారీకి కొంత మొత్తం రుసుముగా తీసుకోవడం జరుగుతుందని, జగనన్న సురక్షలో అన్నీ సేవలూ ఉచితంగానే అందించామని తెలిపారు. తద్వారా ప్రజల నుంచి వసూలు చేయాల్సిన రూ.1.62 కోట్లను ప్రభుత్వమే భరించిందని చెప్పారు. సర్టిఫికేట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చాలా తేలిగ్గా ధ్రువపత్రాలు పొందడంతో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. కుటుంబాల సర్వేలో రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచామని చెప్పారు. ధ్రువపత్రాల జారీ, సేవల విషయంలో రాష్ట్రంలో మూడో స్థానం దక్కిందని తెలిపారు. జగనన్న సురక్షలో రోడ్లు, కాలువల నిర్మాణం వంటి వినతులు వచ్చాయని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌ఛార్జి వాసుదేవరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

10 నుంచి నిరవధిక సమ్మె

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

ఇంటింటికీ తాగునీరు

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని మునగవలస, దన్నానపేట, సంతకొత్తవలస గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.1.72 కోట్లతో ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద అభ్యున్నతే ధ్యేయంగా సిఎం జగన్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ సూర్యనారాయణ, ఎఇ చంద్రమౌళి, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు రాయి చిన్నారావు, దన్నాన సత్యనారాయణ, దన్నాన రవి, బగాది రామినాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం ఉదాసీన వైఖరి అవలంబిస్తే ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామనిజిల్లా విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ ఎం.పి. గోపాలరావు హెచ్చరించారు. నగరంలోని దేవాంగ్‌నెట్ నుంచి సర్కిల్ కార్యాలయం వరకు విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సర్కిల్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. దశల వారీ ఉద్యమంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు జెఎసి నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థలో శాశ్వత ఉద్యోగికి ఇస్తున్న వేతనాలను కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధినిర్వహణలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను తక్షణమే విడుదల చేయాలన్నారు. విద్యుత్ సర్వీసుల్లో జాయిన్ అయిన నాటికి లైన్‌మెన్లను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేస్తూ వేతనాల్లో కోతలు విధించడం తగదన్నారు. తక్షణమే ఉద్యోగులకు పిఆర్‌సిని ఇవ్వాలన్నారు. ఈ నెల 2, 3న సర్కిల్ కార్యాలయాలు, జనరేటింగ్ స్టేషన్లలో రిలే నిరాహార దీక్షలు, 4, 5, 7న నిబంధనల మేరకు పని గంటలు, పని దినాలు పనిచేయడం, 8న విజయవాడలోని విద్యుత్ సౌధా వద్ద మహా ధర్నా, 9న సంబంధిత విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు తమ సెల్ సిమ్‌లను అందజేస్తామని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.తేజేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జెఎసి ప్రధాన, కార్యదర్శులు సంపతిరావు శ్రీనివాసరావు, కన్వీనర్ బి.రమేష్‌కుమార్, సనపల వెంకటరావు, పి.యోగేశ్వరరావు, జి.సురేష్‌కుమార్, సిహెచ్.వెంకటేశ్వరరావు, రాకోటి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

వృద్ధునితో మాట్లాడుతున్న తహశీల్దార్ సరోజిని

వృద్ధుని వివరాలు సేకరణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

మెళియాపుట్టి : మండలంలోని పెంగువాడకు చెందిన జి.లచ్చయ్య దుస్థితిపై గత నెల 29న 'ఆధారం లేదు' అనే కథనాన్ని 'ప్రజాశక్తి' ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన తహశీల్దార్ పి.సరోజిని స్పందించారు. మంగళవారం గ్రామానికి వెళ్లి వృద్ధుడి వివరాలు సేకరించారు. ఆధార్ కార్డు చేయించేందుకు అవసరమైన క్యాస్ట్, రెసిడెన్సి ధ్రువపత్రం తక్షణం అందజేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆధార్ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

సతీష్ వ్యాఖ్యలను ఖండిస్తున్న వైసిపి నాయకులు లింగరాజు, కోటి

సిఎంపై మండల నేత దూషణల పర్వం

సోషల్ మీడియాలో వీడియో వైరల్

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్ నేరుగా ముఖ్యమంత్రి జగన్‌పైనే అసభ్యకర వ్యాఖ్యలతో దూషణలు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణ ప్రాంతంలో సర్పంచ్ బాబూరావుతో మాట్లాడుతూ ఏకంగా సిఎంపైనే అసభ్యకర వ్యాఖ్యలు (మాట్లాడలేని భాషలో) చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో మండలంలో ఏ నోట విన్నా ఆ వీడియో పైనే చర్చి నడుస్తోంది. దీనిపై మరొక గ్రూపునకు చెందిన వైసిపి కార్యకర్తలు ఖండించారు. ఈ ఘటనపై ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోర్టు నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేయలేదని, కాంట్రాక్టు పనుల్లో ఏకపక్షంగా వ్యవహరించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం లేదని మూలపేట సర్పంచ్ బాబూరావు ఆధ్వర్యాన యువకులు పోర్టు వాహనాలను జూలై 30న అడ్డుకున్న సంగతి తెలిసిందే. దీంతో నేరుగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మూలపేట వెళ్లి నిర్వాసితులతో మాట్లాడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మూలపేట వెళ్లే ముందే వైసిపి సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్ మూలపేట సర్పంచ్ బాబూరావుతో మంతనాలు జరిపారు. ఏమైనా ఉంటే ఎమ్మెల్సీని కలిసి కూర్చొని మాట్లాడుకోవాలని ఉచిత సలహాలు ఇచ్చారు. కాంట్రాక్టులు కావాలంటే సామ్రస్యంగా అడగాలని, ఈ మాత్రం దానికి సిఎం వరకు ఎందుకని ప్రశ్నిస్తూ అసభ్య పదజాలంతో దూషించారు. దీంతో పలువురు యువకులు రహస్యంగా వారి సంభాషణ వీడియోను చిత్రీకరించారు. ఆ వీడియో స్థానికంగా ఉన్న అన్ని వాట్సాప్ గ్రూపులో వైరల్ కావడంతో కోత సతీష్‌పై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. నౌపడకు చెందిన సీనియర్ వైసిపి కార్యకర్తలు నీలాపు లింగరాజు, పిట్టా కోటి కలిసి కోత సతీష్ వ్యవహారాన్ని ఖండిస్తూ వీడియోను విడుదల చేశారు. తాము సిఎం అభిమానులమని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దిగజారుడుతనమేనని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సతీష్ పార్టీ ద్వారా సొంత కుటుంబంలోనే మూడు పదవులు అనుభవిస్తూ పార్టీ అధినేతను కించపరచడం తగదని హితవు పలికారు. కోవిడ్ పునరావాస కేంద్రంలో భోజనాలకు కాంట్రాక్టు ద్వారా అధికారులతో కుమ్మక్కయి లక్షల్లో దోచుకున్నారని ఆరోపించారు. మూలపేట పోర్టులో కాంట్రాక్టులు కొట్టేసి నిర్వాసితులకు చేయాల్సిన న్యాయం గురించి మాత్రం ఎక్కడా మాట్లాడటం లేదని విమర్శించారు. మండల స్థాయిలో కేడర్ ఉన్న నాయకులు సిఎంపై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. జిల్లా నాయకులతో పాటు, రాష్ట్ర నాయకత్వం ఈ ఘటనపై స్పందించాలని కోరారు. విచారణ చేసి సతీష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇంటలిజెన్స్ అధికారులు పలువురు నుంచి వివరాలు ఆరా తీశారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న జెసి నవీన్

రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

చక్రధర్ విద్యా సంస్థల అధినేత యాళ్ల చక్రధర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ఆదివారంపేటలో ఉన్న చక్రధర్ విద్యాసంస్థల ఆవరణలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, మలేరియా లాంటి విషజ్వరాలు వ్యాప్తి చెంది ప్లేట్లెట్స్ తగ్గే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఆ సమయంలో బాధితులకు అత్యవసరంగా రక్తం అవసరమవుతుందని తెలిపారు. అందువల్ల జిల్లాలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితి నుంచి రోగులను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన చేపట్టిన రక్త వర్గీకరణ, బ్లడ్ గ్రూప్ నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ కార్డ్సు అందజేశారు. ఈ శిబిరంలో 30 మంది పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ చక్రధర్‌రావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, సెట్‌శ్రీ మేనేజర్ అప్పలనాయుడు, అకౌంటెంట్ రమణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, పి.చైతన్యకుమార్, ఎం.కళ్యాణ్ చక్రవర్తి, బి.చిన్నయ్‌రావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జర్నలిస్టుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థల్లో శతశాతం ఫీజు రాయితీ కల్పిస్తూ కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రొసీడింగ్స్ విడుదల చేయడం అభినందనీయమని జర్నలిస్టు సంఘాల నేతలు కొంక్యాన వేణుగోపాల్, ఎస్.జోగినాయుడు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంఘాల అభ్యర్థన మేరకు కలెక్టర్ స్పందించి విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. కొన్నేళ్లుగా కలెక్టర్ల ప్రొసీడింగ్స్ మేరకు ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజు రాయితీ కల్పిస్తున్నాయని అన్నారు. అదే ప్రక్రియ ఈ ఏడాదీ కొనసాగించేందుకు విద్యాశాఖాధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు కార్పొరేట్, ప్రయివేటు విద్యా సంస్థలు విధిగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జర్నలిస్టులు శ్రీనుబాబు, ఎం.ఎ.వి.సత్యనారాయణ ఉన్నారు.

కృతజ్ఞతలు తెలుపుతున్న జర్నలిస్టులు

నేడు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రారంభం

శ్రీకాకుళం అర్బన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బుధవారం ప్రారంభించనున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పుట్ట అంజనీకుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పైడి హర్షవర్ధన్ నియమితులయ్యారని అన్నారు. న్యాయవాదులను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారి కేసులు ఉచితంగా న్యాయ సేవా అధికార సంస్థ తరపున ఫీజు తీసుకోకుండా వాదిస్తారని అన్నారు. కక్షిదారులు ఎవరికైనా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమతలేకపోతే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలను సంప్రదించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ర్యాలీ ప్రదర్శన నిర్వహిస్తున్న సంఘ నాయకులు

మణిపూర్ ఘటన కలచివేస్తోంది

శ్రీకాకుళం అర్బన్ : మణిపూర్ రాష్ట్రంలో మూడు నెలలుగా మహిళలపై జరుగుతున్న దాడులు, అల్లలు, హత్యలు ఘటన యావత్ దేశాన్ని కలచివేస్తుందని హ్యూమన్ రైట్స్ సంఘ నాయకులు డాక్టర్ ఎ.నాగేశ్వరరావు అన్నారు. మణిపూరల్‌లో గిరిజనులపై కొనసాగుతున్న మారణకాండను నిరసనిస్తూ హ్యూమన్ రైట్స్ సంఘాల ఆధ్వర్యాన నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో మంగళవారం శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతో కలసి ప్రమాణం చేయించారు. అనంతరం ఏడురోడ్ల కూడలి నుంచి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో బిజెపి ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయకుండా ఒక తెగ వారికీ అండగా నిలిచి అల్లర్లు సృష్టించడం దురదృష్టకరమన్నారు. ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులకు ఉరి శిక్ష విధించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంత్రి వెంకటస్వామి, డాక్టర్ టి.మణికంఠ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న విజయ

సచివాలయం ప్రారంభం

ఇచ్ఛాపురం : సిఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని లొద్దపుట్టి పంచాయతీలో ఉపాధి హామీ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ ఆశి సులోచన, దాలయ్యరెడ్డి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బిడ్డకి తల్లి పాలు శ్రేయస్కరం

చంటి బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని లొద్దపుట్టి పంచాయతీ ఐసిడిఎస్ ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యాన నిర్వహించిన తల్లి పాలు వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ నాగరాణి తల్లిపాలు వారోత్సవాలపై వివరించారు.

11 కేజీల గంజాయి స్వాధీనం

జలుమూరు: మండలంలోని లింగాలవలసలో 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.పారినాయుడు మంగళవారం తెలిపారు. ముందస్తు సమాచారంతో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా లింగాలవలసలోని మొజ్జాడ సరస్వతి ఇంట్లో సోదా చేశారు. అమ్మకానికి సిద్ధంగా తెలుపు రంగు గోనె సంచుల్లో ఉంచిన 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయితో పాటు ఆమెను అరెస్టు చేసి కోటబొమ్మాళి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

సంతపేటలో బైక్ చోరీ

ఇచ్ఛాపురం : పట్టణంలో సంతపేటలో కర్రి నాగరాజుకు చెందిన బైక్ చోరీకి గురైంది. ఇంటి దగ్గర రోజులానే బైక్ సోమవారం రాత్రి ఉంచారు. మంగళవారం ఉదయం నిద్ర లేచి సమయానికి బండి కనిపించలేదు. వెంటనే మిత్ర బృదానికి అడిగి తెలుసుకున్నారు. ఎవరూ బైక్ తీయలేదని చెప్పారు. బైక్ హ్యాండిల్ లాక్ తొలగించి మరీ చోరీ చేయడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చెరువులో పడి వృద్ధుడు మృతి

మెళియాపుట్టి : మండలంలోని గొప్పిలికి చెందిన శ్యామ్ పాత్రో (69) మంగళవారం గ్రామ చెరువులో జారిపడి మృతి చెందాడు. స్నానానికి వెళ్తూ జారిపోవడంతో ఈత రాక మునిగిపోయాడు. మృతుడి కుమారుడు కూరపాత్రో ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి.రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

పాముకాటుతో బాలుడు మృతి



లవకుమార్ (ఫైల్)

పొందూరు: మండలంలోని తోలాపిలో రావాడ లవకుమార్ (14) అనే విద్యార్థి మంగళవారం పాముకాటుతో మృతి చెందాడు. సోమవారం అర్ధరాత్రి విద్యార్థి లవకుమార్, తల్లి నీలవేణి, అక్క రమ్యతో కలిసి నిద్రిస్తుండగా పాము కాటు వేసింది. పాముకాటుతో మేల్కొన్న విద్యార్థి వెంటనే పామును నేలకేసి కొట్టి చంపివేశాడు. అనంతరం 108 వాహనంతో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషయమించి మంగళవారం మృత్యువాత పడ్డాడు. ఈ విషయం తెలియడంతో తండ్రి చిన్నారావు తణుకు నుంచి స్వగ్రామానికి చేరుకున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు మృతితో రోదిస్తున్న వీరిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

కొబ్బరి మొక్కలు ఉచితంగా అందించాలి

ప్రజాశక్తి- కవిటి

వరుస ప్రకృతి విపత్తులతో మండలంలోని లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు నేలకూలాయని, వాటిని భర్తీచేసే క్రమంలో ప్రస్తుత రైతు దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉన్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. అందుకు రైతులకు ఉచితంగా కొబ్బరి మొక్కలను అందజేయాలని కోరుతూ కలెక్టరేట్‌లోని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కవిటి మండలానికి నాలుగు లక్షల కొబ్బరి మొక్కలను రైతులకు ఉచితంగా అందించాలని విన్నవించారు. బి.జి.పుట్టుగ గ్రామ పంచాయతీ పరిధిలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లకు విద్యుత్, రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామ సచివాలయాల్లో అధిక సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాటిని భర్తీ చేయాలని కోరారు. రాపాకపుట్టుగలోని ఎంపిపి పాఠశాలకు అదనపు భవనం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బి.జి.పుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఎఫ్ఎ పరీక్షకు అడ్డంకులు

చేరని తెలుగు మాధ్యమం పేపర్లు

ప్రజాశక్తి- టెక్కలి

ఈ ఏడాది విద్యాసంవత్సరం ఆరంభమైన నేపథ్యంలో ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు నిర్వహించాలన్న విద్యాశాఖ ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నుంచి ప్రారంభమైన ఎఫ్ఎ పరీక్షలకు ప్రారంభంలోనే అడ్డంకులు ఏర్పడ్డాయి. మండలంలో తెలుగు మాధ్యమంలో పాఠాలు బోధిస్తున్న ఐదు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు తెలుగు ప్రశ్నపత్రాలు సరఫరా కాలేదు. దీంతో ఉపాధ్యాయులు గందరగోళనానికి గురచ్యారు. మండలంలో 11 ఉన్న పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చాకిపల్లి, రావివలస, నర్సింగపల్లి, లింగాలవలస, బీంపురం ఉన్నత పాఠశాలల్లో తెలుగు మాధ్యమం ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఏడాది ఎఫ్ఎ పరీక్షలు ఆంగ్ల మాధ్యమం ద్వారానే నిర్వహించాలని విద్యాశాఖాధికారులు ఆదేశించడంతో ప్రశ్నపత్రాలన్నీ ఆంగ్ల మాధ్యమంలోనే సరపరా అయాయి. అయితే పై తెలుగు మాధ్యమం పాఠశాలలకు తెలుగు ప్రశ్నపత్రాలు సరఫరా కాలేదు. ఈ విషయంపై ఎంఇఒ దాసుపురం చిన్నారావు దృష్టికి ఉపాధ్యాయులు తీసుకెళ్లారు. ఆయన స్పందించి ఇంగ్లీష్ మాధ్యమం పేర్లను ఆయా పాఠశాలలకు తీసుకెళ్లి బోర్డుపై తెలుగులో రాయించి పరీక్షలు రాయించారు.

అసంబద్ధ నిర్ణయం

ఎఫ్ఎ పరీక్షలను ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించాలని ఆలోచించడం అసంబద్ధ నిర్ణయమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కురమాన దాలయ్య అన్నారు. ఒక పక్క మాతృ భాషలోనే బోధన జరగాలని జాతీయ విద్యావిధానం, కోర్టులు, కేంద్రం చెబుతున్నా... మన రాష్ట్రం మాత్రం ఆంగ్ల మాధ్యమం బోధనపై ఎందుకు ఆసక్తి కనబరుస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. అసబద్ధ నిర్ణయాలు వల్ల విద్యావిధానం గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టబడుతుందని అన్నారు. తెలుగు మాధ్యమం పాఠశాలలకు ప్రశ్నపత్రాలు సరఫరా కాకపోవడం అధికారుల తప్పిదమేనని అన్నారు.

అవగాహన కల్పిస్తున్న కూన రవి

'మహాశక్తి' ప్రారంభం

ఆమదాలవలస : టిడిపి మేనిఫెస్టోలో పొందుపర్చిన మహాశక్తి పథకంతో ప్రజలకు ఎంతో మేలు కలగనున్నదని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని శ్రీనివాసాచార్యులపేటలో మహాశక్తి పథకాలపై మహిళలకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ముందుగా పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇద్దరు విద్యార్థులకు రూ.15 వేలు చొప్పున అమ్మఒడి ఇస్తామని హామీనిచ్చారని, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత ఒకరికి రూ.13 వేలు మాత్రం తల్లుల ఖాతాలో జమ చేశారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15 వేలు చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తామని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీత, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షులు మెట్ట సుజాత, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎంపిటిసి బొడ్డేపల్లి సుగుణమ్మ, ఎంపిటిసి ప్రతినిధి లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ తమ్మినేని విద్యాసాగర్, సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

కొత్తూరుకు బస్సు సౌకర్యం

టెక్కలి : టెక్కలి ఆర్‌టిసి డిపో నుంచి కొత్తూరుకు బస్సు సౌకర్యం కల్పించామని డిపో మేనేజర్ నక్క శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో కొతూరు మండలం చేరిన నేపథ్యంలో సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు నేరుగా బస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం నుంచి ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఉదయం 9.30కు బయలుదేరి జర్జంగి, శ్రీముఖలింగం, హిరమండలం మీదుగా కొత్తూరుకు చేరుకుంటుందని చెప్పారు. ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జరభద్రం

మెళియాపుట్టి : మండలంలో పట్టుపురం-మందస రోడ్డు గోపీనాథపురం సమీపంలో రహదారి కల్వర్టుకు రంధ్రం ఏర్పడింది. శిథిలమైన ఈ కల్వర్టును అభివృద్ధి చేకుండా ఇటీవల దీనిపై నుంచే బిటి రోడ్డు వేశారు. కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసినా ఇంతవరకు పనులు చేపట్టకపోవడంతో కల్వర్టుకు గొయ్యి ఏర్పడింది. దీనితో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టు మరింత శిథిలం కాకుండా తక్షణం అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పర్లాకిమిడి-పలాస రోడ్డులో చాపర, పట్టుపురం కల్వర్టులకు రంధ్రాలు ఏర్పడ్డాయి. అలాగే ఈ రోడ్ వేసిన మూడు నెలలకే మరమ్మతులకు గురయ్యాయి.

గోతిలో చెట్టు కొమ్మను పెట్టిన స్థానికులు

పిల్లల విభాగానికి 'ముస్కాన్' గుర్తింపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రిమ్స్ ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఉన్న చిన్నపిల్లల విభాగానికి ముస్కాన్ నేషనల్ స్టాండర్డు గుర్తింపు మంగళవారం దక్కింది. గత నెల 21, 22 తేదీల్లో ఆస్పత్రిని సందర్శించిన లక్ష్యా బృందం ముస్కాన్ నేషనల్ స్టాండర్డ్స్ ప్రకారం పిడియాట్రిక్ డిపార్ట్‌మెంట్ ఓపిడి, ఐపిడి, ఎస్ఎన్ సియు, ఎన్ఆర్‌సి విభాగాలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పరిశీలనలో 91 శాతం లక్ష్య స్కోరును సాధించింది. నాలుగు విభాగాలకు గుర్తింపునిస్తూ ప్రభుత్వం నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రశంసాపత్రాలు పంపించారు. క్వాలిటీ అధికారి మంత్రి రవికుమార్, పిడియాట్రిక్ వైద్యులు కోటేశ్వరరావు, శ్రావ్య, సుజాత, ఎన్ఎపిహెచ్‌లకు ఈ పత్రాన్ని కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అందజేశారు.

పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

జాతీయ కుటుంబ ఆరోగ్య సేవలపై సర్వే

పోలాకి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సర్వే నిర్వహిస్తున్నట్లు గుప్పెడుపేట వైద్య అధికారి డాక్టర్ రత్నరాజు తెలిపారు. ఈ సందర్భంగా బెలమర, పాలవలస గ్రామాలను ఎంపిక చేసి మంగళవారం బృందం ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టిందిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు అన్నింటిపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, 104 సేవలు సరిగా అందుతున్నాయా? లేవా? అని అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు. పోషక ఆహారాలు లోపాలు ఏమైనా ఉన్నాయా? గర్భిణులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు శతశాతం అందుతున్నాయా? లేవా? అని అడిగి తెలుసుకుంటున్నారు వాటితో పాటు చిన్న పిల్లలు పుట్టిన నుంచి వారు పెద్దవాళ్లు అయ్యేంతవరకూ ఇవ్వాల్సిన టీకాలు సక్రమంగా పడుతున్నయా? లేవా? అడిగి తెలుసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సరస్వతి, ఇఒ మెండ కృష్ణారావు, శివగనేష్, దివ్య, రవికుమార్, వెంకట రత్నం పాల్గొన్నారు.

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

టిడిపి మేనిఫెస్టోను వివరించాలి

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి: వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన చేస్తుందని విమర్శించారు. ఈ సందర్భంగా వైసిపి కాకినాడ కార్పొరేషన్ 16వ డివిజన్ నాయకులు కొనాడ ప్రకాశ్, మత్స్యకార నాయకులు వారాది చంటి, అర్జాల రమణ సారథ్యంలో వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గరికిన చిట్టిబాబు, పేర్ల కోదండరావు గంగిరి నాగేశ్వరరావు, చింతపల్లి తాతారావు, కొనాడ రాము, గురుగుబెల్లి గోవింద్, కరుకు సింహాద్రి, కుంద కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్ట్రెచర్‌ను అందజేస్తున్న సురేష్

ఆస్పత్రి అభివృద్ధికి సహకారం

పలాస : పలాస ప్రభుత్వాస్పత్రికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్, కార్యదర్శి కె.వి.శివకృష్ణ, కోశాధికారి పి.రవికాంత్ అన్నారు. పిసిఎంఎ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన కొనుగోలు చేసిన రోగుల సౌకర్యార్థం స్ట్రెచర్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల కోసం ఆస్పత్రులకు ఇంకేమైనా అవసరమైతే మా దృష్టికి తీసుకొస్తే సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీర్ భవానీశంకర్, సూపరింటెండెంట్ డాక్టర్ మేఘన, వైద్యులు కూర్మారావు, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, లొత్తూరు సర్పంచ్ ప్రతినిధి సీమాన్, మాజీ సర్పంచ్ సవర మోహనరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

లావేరు : పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని బుడుమూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. లావేరు మండలం బుడుమూరు ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ పర్యావర పరిరక్షణకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల పర్యావరణ క్లబ్బు సభ్యులు, జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు రమేష్ మొక్కలను నాటారు.

ఆమదాలవలస : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని 14వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి చీఫ్ ఆఫీసర్ పి.మోహనరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కమాండింగ్ ఆఫీసర్ కార్యాలయం నుంచి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విభాగానికి సరఫరా అయిన మొక్కలను పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నాటారు. చెట్లను పెంచాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.ఎ.రాములు, సెకెండ్ ఆఫీసర్ బి.శరత్ కుమారి, ఉపాధ్యాయులు ఎం.వి.ఆర్.భట్లు సాంఘీక సంక్షేమ వసతిగృహ అధికారి షేక్ బాష పాల్గొన్నారు.

లావేరు : మొక్కను నాటుతున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

సిక్కోలు విద్యార్థినుల పార్లమెంట్ సందర్శన

● లోక్‌సభ పనితీరు, విశిష్టతను వివరించిన ఎంపీ
● 'ఢిల్లీ దర్శన్'కు జిల్లా యువతకు అరుదైన అవకాశం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పలురంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థినులు పార్లమెంట్‌ను మంగళవారం సందర్శించారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆలోచనల మేరకు చట్టసభల్లో ప్రజాప్రతినిధుల పనితీరు, వాటి నిర్వహణ, ప్రత్యేకతలను భవిష్యత్ భారత నిర్మాతలైన యువతకు తెలియజేసేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా అరుదైన అవకాశాన్ని జిల్లా యువతకు అందించేలా 'ఢిల్లీ దర్శన్'కు రూపకల్పన చేశారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో అందిన దరఖాస్తులను పరిశీలించి తుది దశలో విద్య, క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో రాణిస్తున్న జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థినులను ఎంపిక చేశారు. వీరంతా మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో పార్లమెంట్ కార్యకలాపాలను వీక్షించారు. సభలో సభ్యుల పనితీరును నిశితంగా తెలుసుకున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం రామ్మోహన్ నాయుడు వీరందరికీ పార్లమెంట్‌ను చూపించారు. పలు మంత్రిత్వశాఖలు, ప్రధాన గ్రంథాలయం, వాటి విశిష్టతను తెలియజేశారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ పర్యటనలో విద్యార్థినులంతా ఢిల్లీలో పలు ప్రాంతాలను సందర్శించనున్నారని వివరించారు. ఢిల్లీ సందర్శనలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇటీవల యువ పురస్కారం అందుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన ఉప్పాడ రేష్మ (శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల), ఎన్ఎస్ఎస్‌లో జాతీయ స్థాయి శిబిరాల్లో ప్రాతినిధ్యం వహించిన పలాస నియోజకవర్గానికి చెందిన బమ్మిడి రంజని (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ-శ్రీకాకుళం), వికలాంగత్వాన్ని ఎదిరించి, విద్యలో రాణిస్తున్న టెక్కలి నియోజకవర్గానికి చెందిన ఎన్.పవిత్ర ప్రియ (వమరవల్లి డైట్), జాతీయస్థాయి యూత్ పార్లమెంట్‌లో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించడంతో పాటు సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రస్థాయిలో రెండో స్థానం సాధించిన పాతపట్నం నియోజకవర్గానికి చెందిన ముళ్ల సంధ్యారాణి (పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల) ఉన్నారు.

పార్లమెంట్‌ను సందర్శించిన విద్యార్థినులతో ఎంపీ రామ్మోహన్ నాయుడు

కృష్ణదాస్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

సంక్షేమానికి ప్రాధాన్యం

నరసన్నపేట: నరసన్నపేట కేంద్రంలోని జగన్నాథపురం వార్డులో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పోస్టర్లను అందజేశారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మరళి, జెడ్‌పిటిసి ప్రతినిధి చింతు రామారావు, వైస్ ఎంపిపి ప్రతినిధి పాగోటి రాజారావు, సర్పంచ్ బి.శంకర్, కెసిహెచ్ గుప్త, సదాశివుని కృష్ణ, కృష్ణబాబు పాల్గొన్నారు.

టెక్కలి : ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జడ్‌పిటిసి దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని నర్సింగపల్లి పంచాయతీ పాత్రపురం, నరహరిపురం గిరిజన గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరిస్తూ... ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రౌతు జయమోహన్, గుజ్జు మోహన్‌రెడ్డి, కె.కామేశ్వరరావు, మెట్రి శంకరరావు, బుసకల శ్రీనివాసరావు, మెండ భాస్కరరావు, పోలాకి వీరవసంతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

కిడ్నీ బాధితుడికి సంతబొమ్మాళి యువజన సేవా సంఘం సభ్యులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. సంతబొమ్మాళిలో అట్టాడ వేణు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వైద్యులను సంప్రదిస్తే రెండు రోజులకొకసారి డయాలసిస్ చేయాలని సూచించారు. వారి కుటుంబం ఆర్థికంగా తట్టుకోలేక వైద్యం చేయలేకపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంతబొమ్మాళి యువజన సేవా సంఘం ద్వారా రూ.10,500 నగదు సేకరించి అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు అట్టాడ సాయికుమార్, కూచెట్టి భానుప్రకాష్, కొన్న రాము, పప్పు భీమారావు, నారాయణ, గణపతి పాల్గొన్నారు. యువజన సంఘం స్థాపించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సహకారంగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ యువజన సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

టెక్కలి : మండలంలోని నర్సింగపల్లికి చెందిన రాంబాబు ఛారిటబుల్ ట్రస్టు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన పొట్నూరు లావన్న కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.పది వేలు నగదు ఆర్థికసాయం కింద మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఎన్ని షణ్ముఖరావు, పెదరట్టి మణి పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్లీడర్‌గా గోవిందరావు కొనసాగింపు

గోవిందరావు

ఆమదాలవలస : పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా సీనియర్ న్యాయవాది సీపాన గోవిందరావును ప్రభుత్వం నియమించింది. 2020 ఫిబ్రవరిలో ఈయనను నియమించారు. ఈయన పదవీ కాలం ఈ సంవత్సరం ఫిబ్రవరితో ముగిసింది. ఈయన అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం మరో మూడేళ్లు పదవీ కాలానికి తిరిగి ఈయనను నియమించింది. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ తనను ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభుత్వం తిరిగి నియమించడంలో సహకరించిన శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయన గతంలో కాంగ్రెస్ హయాంలో మున్సిపాలిటీకి ఐదేళ్ల పాటు న్యాయ సలహాదారుగా వ్యవహరించారు.

తహశీల్దార్‌గా ప్రసాదరావు

ప్రసాదరావు, తహశీల్దార్

పొందూరు: పొందూరు మండలం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వై.వి.ప్రసాదరావు మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఈయన ప్రస్తుతం ఎచ్చెర్ల డిటిగా పనిచేస్తున్నారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన రాంబాబు వ్యక్తిగత కారణాల రీత్యా సెలవుపై వెళ్లిపోయారు. అనంతరం జి.సిగడాం తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావుకు బాధ్యతలు అప్పగించారు. రెండు మండలాల బాధ్యతలు చేపట్టడం కష్టంగా ఉండడంతో కలెక్టర్ ప్రసాదరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చిగుళ్లను తుంచుతున్న రైతులు

వరి చిగుళ్లు తుంచాలి

ఆమదాలవలస : వరి పంట నాట్లు వేసేటప్పుడు తప్పకుండా చిగుళ్ల తుంచి బీజామృతంలో నారు శుద్ధి చేసుకుని నాట్లు వేసుకుంటే పంటకు పురుగులు, తెగుళ్ల రాకుండా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ నక్క చిరంజీవి అన్నారు. మండలంలోని చేపేనపేట, కొరపాం, నిమ్మతొర్లువాడ గ్రామాల్లోని రైతుల చేత వరి నారును చిగుళ్ల తుంచి నారు శుద్ధి చేయించి ఎనిమిది ఎకరాల్లో ఉబాలు వేసినట్లు తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల పంట మొదటి దశలోనే ఏవైనా పురుగుల గుడ్ల సముదాయాలను లేకుండా చేయవచ్చని అన్నారు. మా సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి వారితో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను చేయిస్తున్నారని అన్నారు.

లోకేశ్వరరెడ్డి దాతృత్వం

వాహనంలోకి ఎక్కిస్తున్న లోకేశ్వరరెడ్డి

ఇచ్ఛాపురం : మానసికంగా ఆరోగ్యం సక్రమంగా లేని అనాథలకు విశాఖ మెంటల్ ఆస్పత్రికి తరలిస్తున్న రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు చేస్తున్న కృషికి పలువురు అభినందించారు. ఇందులో భాగంగా మంగళవారం మానసిక వికలాంగుడిని హక్కును చేర్చుకుని ఆస్పత్రికి తరలించారు. మనోబంధు స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనాథులుగా రోడ్లపై సంచారిస్తున్న మానసిక రోగులను మానవ సేవే మాధవ సేవగా ఆచరించి విశాఖ మెంటల్ ఆస్పత్రికి చేర్పిస్తున్నారు.

నేడు స్పీకర్ సీతారాం పర్యటన

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేట, నందివాడ, నరసాపురం గ్రామాల్లో బుధవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటించనున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో జలజీవన్ మిషన్ కార్యాక్రమంలో భాగంగా ఇంటింటికీ కుళాయిల పనులకు, వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొనాలని కోరారు.

శాశ్వత భూహక్కుదారులుగా గుర్తించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఇరవై సూత్రాలు అమలులో భాగంగా తమకు అప్పటి అధికారులు కేటాయించిన భూములపై శాశ్వత భూహక్కు కల్పించేలా చొరవ తీసుకోవాలని సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురానికి చెందిన రైతులు కోరారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంలో అవధానుల చెరువు పక్కన గల బంజరు భూమిలో 1976లో 20 సూత్రాల ప్రాతిపదికన నిరుపేద ప్రజలకు అప్పటి ప్రభుత్వ భూమిని పంచడం ద్వారా తమకు భూములు ఇచ్చారని అన్నారు. అక్కడి భూమిలో పెద్ద కంచి చెట్లు, మట్టి దిబ్బలు, గచ్చపొదలు తీసివేసి ఆ భూమిని చదును చేసి సాగు చేసుకుంటూ ఉన్నామని అన్నారు. ప్రభుత్వం వారు కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ ద్వారా రిజిష్టర్ చేసి చేతి పనిముట్లు, దుక్కి పశువులు, నీటి ఇంజిన్లు ఇచ్చారని తెలిపారు. అప్పటి నుంచి సాగు చేసుకొంటూ జీవనోపాధి పొందుతున్నామని అన్నారు. 2018లో జాయింటు ఫార్మింగ్ సొసైటీల కింద ఉన్న భూములకు సర్వే చేసి రైతులకు నేరుగా పట్టాలు ఇచ్చి వారికి పూర్తి హక్కులు కల్పించేందుకు శ్రీకాకుళం యూనిట్-4 ఎడి ఉత్తర్వులతో మండల సర్వేయరు, విఆర్ఒ, కో-ఆపరేటివ్ జాయింట్‌ఫార్మింగ్ ఎడాప్టింగ్ ఆఫీసరు ఆధ్వర్యాన డిజిపిఎస్ మెషిన్ సర్వే చేసి రైతులకు సర్వే నంబరు కేటాయించి ఎగ్రిమెంట్ చేసి ఉన్నాయని తెలిపారు. తమకు ఇచ్చిన భూములకు ఎటువంటి పట్టాదారు, పాసు పుస్తకాలు లేవని, ఈ నేపథ్యంలో భూములను రీసర్వే చేసి భూయజమాన్యపు హక్కుదారులుగా తమను గుర్తించేలా చూడాలని విన్నవించారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి ఎంపిపి కె.వి.జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతులు

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పరిధిలో లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (ఫోక్సో-2012) సవరణ చట్టం-2020, నిబంధనలు-2012, సవరణ నిబంధనలు-2021 ప్రకారం స్పెషల్ బిఇడి అర్హత కలిగిన స్పెషల్ ఎడ్యూకేటర్స్, వ్యాఖ్యాతలుగా నియమించేందుకు హిందీ, ఒరియా, ఉర్దు భాషా పండితులు, భాషా అనువాదంలో డిప్లమా కోర్సు చేసిన అనువాదకుల నుంచి ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు ఐసిడిఎస్ పీడీ జయదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఫోక్సో బాధిత పిల్లల కేసుల్లో విచారణ జరిపిన సమయంలో అవసరమైనప్పుడు సేవలు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఫోక్సో నిబంధనల ప్రకారం సేవలు అందించిన వారికి పారితోషికం అందజేస్తామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా బాలల రక్షణ విభాగం, జిల్లా స్త్రీ,శిశుసంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయం, 80 ఫీట్ రోడ్డు, వాంబే కాలనీ, శ్రీకాకుళం అన్న చిరునామాకు సంప్రదించాలని అన్నారు. ఇతర వివరాలకు 7901597211, 9985522840 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సమీక్షిస్తున్న కమిషనర్ ఓబులేసు

రేబిస్ రహిత నగరంగా శ్రీకాకుళం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు అనుగుణంగా శ్రీకాకుళం నగరాన్ని రేబిస్ రహిత నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో వీధి కుక్కల జనన నియంత్రణపై మంగళవారం సమీక్షించారు. ఖాజీపేట ఎబిసి సెంటర్ వద్ద ఎబిసి, ఎఆర్‌వి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నట్టు తెలిపారు. ఈ బాధ్యతలను నిర్వర్తిస్తున్న గ్రీన్ మెర్సీ సంస్థ రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరావు, హెడ్ క్వార్టర్స్ వెటర్నరీ పాలిక్లినిక్ ఎడి డాక్టర్ వై.వి.కృష్ణారావు, వెటనరీ సర్జన్ డాక్టర్ హేమంత్ కుమార్, గ్రీన్ మెర్సీ ఎబిసి సర్జన్స్ డాక్టర్ సాయి ఆదిత్య, డాక్టర్ హర్షవర్ధన్ పాల్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

బూర్జ : మండలంలోని సింగన్నవలసలో మంగళవారం సర్పంచ్ తులగాపు శ్రీనివాసరావు ఆధ్వర్యాన ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. ప్రస్తుతం విస్తరింగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలుగా కాలువల్లోని చెత్తా చెదారాని, పూడికలన తొలగించారు. వాటిని డంపింగ్‌యార్డుకు తరలించి మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టారు.

సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

సిఎంను కలిసిన నాయకులు

టెక్కలి రూరల్ : విశాఖపట్నంలో షాపింగ్ మాల్ శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం కలిశారు. ఈ మేరకు సిఎంకు స్వాగతం పలికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.

మహిళలను పరీక్షిస్తున్న వైద్యులు మృదుల

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జలుమూరు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నం ఐవిఎఫ్ సెంటర్ వైద్యులు కర్రి మృదుల అన్నారు. మండలంలోని ఎర్రన్నపేటలో ఉచిత ఐవిఎఫ్ స్త్రీ, ప్రసూతి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది, గ్రామస్తులు బి.కృష్ణారావు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్ : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాష్ట్ర డెప్యూటీ జనరల్ మేనేజర్ రంగరాజన్ కుటుంబ సభ్యులతో కలిసి అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి నిర్వహించే పలు సేవల్లో డిజిఎం దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాగణంలోని అనివేటి మండపంలో ఆయనకు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఇఇ వి.హరిసూర్య ప్రకాష్ అరసవల్లి చిత్రపటాన్ని అందజేశారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్లు, రైతు భరోసా కేంద్రాలు, నాడు-నేడు పనుల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపిపి కడియాల పద్మ అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణం సకాలంలో జరగాలని, ఇప్పటికే వివిధ దశలు పూర్తి చేసుకున్న నిర్మాణాలకు పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణాలకు బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, కో-ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్, ఎంపిటిసి పూడి నీలాచలం, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, డిటి టి.రామచంద్రరావు, జెఇ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఎంపిపి పద్మ

'ఐతమ్' అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

దుర్గాప్రసాద్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కెల్లి దుర్గాప్రసాద్‌కు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) గౌహతి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్ డిగ్రీని ప్రదానం చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ప్రొఫెసర్ మానన్దాస్, ప్రొఫెసర్ ఎస్.పాల్ మార్గదర్శకత్వంలో 'ఎక్స్ పర్మెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ కన్స్ మేగ్నెటిక్ ఫీల్డ్ అసిస్టెడ్ జిటిఎడబ్ల్యూ ఆఫ్ సిమిలర్ అండ్ డిసిమిలర్ లో కార్బన్ స్టీల్స్ అండ్ ఎఐఎస్ఐ 304 స్టెయిన్ లెస్ స్టీల్' అనే అంశంపై దుర్గాప్రసాద్ చేసిన పరిశోధనకు ఈ పిహెచ్‌డిని ఐఐటి గౌహతి జారీ చేసిందన్నారు. ఐఐటి గౌహతిలో పిహెచ్‌డి సాధించడంపై ఐతమ్ డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెస్టా డీన్ డాక్టర్ డి.ఆజాద్, మెకానికల్ హెచ్‌డి డాక్టర్ డి.శ్రీ రాములు, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

పట్టాను అందజేస్తున్న మంత్రి ధర్మాన

ఇళ్ల పట్టాల పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ : నగర పాలక సంస్థ పరిధిలోని పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అందులో భాగంగా సొంతింటికలను నెరవేర్చడానికి వీలుగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో 270 మంది లబ్ధిదారులకు మంగళవారం ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎన్.వెంకటరావు, వైసిపి నగర అధ్యక్షులు సాధు వైకుంఠరావు, చల్ల అలివేలు, మంగా సుగుణారెడ్డి పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

నందిగాం : మండలంలోని వల్లభరాయుడుపేట ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాన్ని టెక్కలి డిఎల్‌పిఒ ఐ.వి.రమణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త సంపద తయారీ కేంద్రంలో మొక్కలను నాటారు. సర్పంచ్ మల్ల సీతారాం, కార్యదర్శులు రామ నాయుడు, నంద కిషోర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ విగ్నేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.

ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

కోటబొమ్మాళి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం రుచికల భోజనం తయారు చేసి పెట్టాలని ఎంఇఒ ఎస్.అప్పాలరాజు ఆదేశించారు. మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట ఎంపిపిఎస్ పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల లెసన్ ప్లాన్, డైరీ, నోట్‌బుక్, వర్కుబుక్‌లను పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల అవరణలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను ఎంపిటిసి బొడ్డు అప్పన్నతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.లక్ష్మణరావు, ఉపాధ్యాయులు సనపల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు

టెక్కలి రూరల్ : టెక్కలి మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటర్లకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లందరూ సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మీకిచ్చిన 50 కుటుంబాలకు చేరవేయాలన్నారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాలంటరీలందరూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఎండిఎంలో నాణ్యత పాటించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తిరుమల చైతన్య

ప్రజాశక్తి- జలుమూరు

జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని డిప్యూటీ డిఇఒ తిరుమల చైతన్య అన్నారు. మండలంలోని కరవంజలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఆదర్శ పాఠశాలలను మంగళవారం సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలన్నారు. మెనుతోపాటు నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువు సామర్థ్యాలపై విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. ఆయనతోపాటు ఎంఇఒ 1, 2 బి.మాధవరావు, ఎన్.వి.ఎస్.ఆర్.ప్రసాదరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలి

ప్రజాశక్తి- జి.సిగడాం

వైసిపి కలసికట్టుగా పనిచేస్తూ... సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని బలిజ కళ్యాణ మండపంలో వైసిపి నాయకులతో, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కొత్త ఓటర్లను చేర్పించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, జెసిఎస్ ఇన్‌ఛార్జి డోల వెంకటరమణ, వైస్ ఎంపిపి టి.వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న వెంకటరమణ

పోలాక : మండలంలోని అంపలాంకు చెందిన టిడిపి నాయకులు నల్లాన వెంకునాయుడును మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం పరామర్శించారు. వెంకునాయిడు అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో చికిత్స తీసుకుని ఇటీవల ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున రమణమూర్తి అతనని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలాకి కేంద్రంలో కాలువలో గల్లంతై మృతి చెందిన ముప్పిడి శాంతారావు కుటుంబ సభ్యులను, గుప్పిడిపేటలో సముద్రం పడవ ప్రమాదంలో మృతి చెందిన సిరిగిడి కామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.వెంకట అప్పలనాయుడు, లుకలాపు రాంబాబు, భైరి భాస్కరరావు, కోడ తాతారావు, కుప్పిలి వెంకటరమణ పాల్గొన్నారు.

బెంతు ఒరియాల ఆందోళన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

నియోజకవర్గంలోని బెంతు ఒరియాకు ఇంటిగ్రేటెడ్ ధ్రువపత్రాలు జారీ చేయాలని ఈ సంఘం నాయకులు బృందావన్ బిశాయి డిమాండ్ చేశారు. మండలంలోని రక్తకన్నకు చెందిన బెంతు ఒరియాలు భారీ ర్యాలీగా నినాదాలు చేస్తూ... పట్టణంలోని బస్టాండ్ వద్ద మంగళవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ధ్రువపత్రాలు జారీ చేసి, ఇప్పుడు అర్ధాంతరంగా నిలిపివేయడం దారుణమని అన్నారు. ధ్రువపత్రం లేకపోవడంతో విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు కాళ్ల దిలీప్ కుమార్ యాదవ్, కృష్ణయ్య, ఎస్.ఎన్.పండా, జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుమన్, పరశురాం పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బెంతు ఒరియాలు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

KKM METALS

MANUFACTURER & SUPPLIER

MANUFACTURING OF ALUMINIUM UTENSILS DEALS A TO Z TENT HOUSE & HOTEL MATERIALS

All kinds of
- TENT HOUSE MATERIALS
- HOTEL ALUMINIUM UTENSILS
- STAINLESS STEEL UTENSILS
- MAHARAJA CHAIRS
- STEEL SOFAS
- WOODEN SOFAS
- STEEL CHAIRS
- PLASTIC CHAIRS ALL COLOUR
- FLOOR CARPETS ETC.,

DEALERS FOR NATIONAL CHAIRS, SUNDARAM CARPETS, OBETEE CARPETS.

KRISHNA KIRAN 08942-270008

KISHORE KUMAR CELL: 09246636591

SHED NO: F1,F2,F3,F4 & PLOT NO:36, INDUSTRIAL PARK, NAVABHARATJN., SRIKAKULAM-532415, Email: kkm.sklm@gmail.com

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

43rd Years ANNIVERSARY

ప్రత్యేక అనుబంధం

శ్రీకాకుళం జిల్లా

Advt. Feature

బుధవారం 02-8-2023 16 పేజీలు

43rd Anniversary

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, కార్మికులకు అండగా ఉంటూ... నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ... అందరి మన్ననలు పొందుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ శ్రీకేశ్ బి లాఠకర్ గారు
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం

శ్రీ టి. శ్రీనివాస ప్రసాద్, B.E.
RWS, SE, శ్రీకాకుళం

G. JOHN BENHUR
RWS, EE, శ్రీకాకుళం

మరియు సిబ్బంది

ఆర్. రత్నంబాబు, బి. రఘుబాబు

43 ఏళ్ల అక్షర ప్రస్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

1980 సంవత్సరపు చివరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలల పాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరోవైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. 60వ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చు యంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దాని పైనే అప్పటివరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు.

ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది.

'వారపత్రికగా సెలవు-దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ప్రజాశక్తికి 60 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. 40వ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లోనూ ప్రజాప్రయోజనాలకు పట్టంకట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్- ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లనూ చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ (మిగతా...9లో)

'ప్రజాశక్తి'కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

ప్రగతి పథంలో జిల్లా ప్రజా పరిషత్ - శ్రీకాకుళం

- 15 వ ఆర్థిక సంఘం నిధులు 2021-22 ఆర్థిక సం॥ మొదటి విడతగా జెడ్పీ పద్దునకు ట్రైడ్ గ్రాంట్ క్రింద 5.58 కోట్లు , అన్ టైడ్ గ్రాంట్ క్రింద 3.70 కోట్లు , మొత్తం రూ.9.28 కోట్లు.
- రెండవ విడత టైడ్ గ్రాంట్ క్రింద రూ.5.54 కోట్లు ,అన్ టైడ్ గ్రాంట్ క్రింద రూ. 3.70 కోట్లు, మొత్తము రూ.9.24 కోట్లు సర్దుబాటైంది.
- 2022-23 ఆర్థిక సం॥కి మొదటి విడతగా టైడ్ గ్రాంట్ క్రింద రూ.5.78 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ క్రింద రూ.3.90 కోట్లు మొత్తము 9.66 కోట్లు సర్దుబాటైంది. మండలాల పద్దులకు గాను 2021-22 ఆర్థిక సం॥ నకు మొదటి విడతగా ఉమ్మడి జిల్లాలో గల 38 మండలాలకు టైడ్ గ్రాంట్ క్రింద రూ.5.58 కోట్లు , అన్ టైడ్ గ్రాంట్ క్రింద రూ.3.70 కోట్లు , మొత్తము రూ.9.28 కోట్లు , రెండో విడత టైడ్ గ్రాంట్ క్రింద రూ. 5.55 కోట్లు , అన్‌టైడ్ గ్రాంట్ రూ.3.70 కోట్లు , మొత్తం రూ 9.24 కోట్లు సర్దుబాటైంది.
- 2022-23 ఆర్థిక సం॥ నకు మొదటి విడతగా 38 మండలాలకు టైడ్ గ్రాంట్ క్రింద రూ.5.76 కోట్లు, అన్ టైడ్ గ్రాంట్ క్రింద రూ. 3.84 కోట్లు మొత్తం రూ. 9.60 కోట్లు సర్దుబాటైంది.
- 15 వ ఆర్థిక సంఘం నిధులు 2021-22 సం॥ నకు జిల్లాలో గల 38 సిపిడబ్ల్యుఎస్ స్కీంల నిర్వహణకు రూ. 24.84 కోట్లు మంజూరు చేయడమైంది.2022-23 సం. ఈ స్కీంలకు రూ.27.52 కోట్లు మంజూరు చేయడమైనది.
- 15వ ఆర్థిక సంఘం నిధులు 2021-22 , 2022-23 ఆర్థిక సంవత్సరాలకు రూ.15.85 కోట్ల అంచనాలతో త్రాగునీటి అవసరాలక 471 పనులు మంజూరు చేయడమైంది. 2023-24 సం॥ నకు ఇప్పటి వరకు రూ.11.61 కోట్ల అంచనాలతో గ్రామాలలో 363 శనిటేషన్ పనులు మంజూరు చేయడమైనది.
- సాధరణ నిధుల నుండి 2022-23 సంవత్సరం నకు రూ. 4.84 కోట్ల అంచనాలతో 126 పనులు మంజూరు చేశాం 2023-24 సం॥ ఇప్పటి వరకు రూ. 3.21 కోట్ల అంచనాతో 71 పనులు మంజూరు చేశాం.
- జిల్లా పరిషత్, యాజమాన్యం పరిదిలో వివిధ హోదలలో పనిచేసి మరణించిన -ఉపాధ్యయ /ఉపాధ్యయేతర ఉద్యోగుల కుటుంబ సభ్యులలో ఒకరికి సాంఘిక భద్రతా పథకం క్రింద 59 మందికి వివిధ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాం. 3 బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేశాం. వివిధ కేడర్లలో 7గురికి -ఉద్యోగోన్నతితో పాటు ప్రభుత్వ అనుమతితో గత ఏడాది వివిధ కేడర్లలో గల 378 మంది ఉద్యోగులకు, ఈఏడాది 51 మందిని పారదర్శకంగా బదిలీ చేశాం.
- జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం.ప్రాంగణంలో 15వ ఆర్థిక సంవత్సరం నిధులతో 20 సోలార్ లైట్లు ఏర్పాటు చేశాం. సమావేశ మందిరానికి సోలార్ సిస్టంలో విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నాం.
- జడ్పీలో 2022-23 సంవత్సరం నకు అంచనా బడ్జెట్ లో రూ.1260.16 కోట్లు ఆదాయం చూపి, వివిధ పద్దులకు అంచనా బడ్జెట్ కేటాయింపులు రూ.1102.95 కోట్లు చేయడమైంది. మిగులు అంచనా బడ్జెట్ రూ.157.21 కోట్లుగా చూపడమైనది.
- ప్రస్తుతం ఉన్న భవనం శిదిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని నిర్మించేందుకు చరcలు తీసుకుంటున్నాం. అలాగే 12మండల కార్యాలయాలకుకొత్త భవనాలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.
- జిల్లాలో గల 38 మండలాలలో వ్యవసాయ అనుబంధం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ప్రతిపాదించాం దనలు చేయడమైనది.

ఆర్. వెంకట్రామన్
ముఖ్య కార్య నిర్వహణాధికారి
జిల్లా ప్రజా పరిషిత్, శ్రీకాకుళం.

శ్రీమతి పిరియా విజయ సాయిరాజ్
చైర్పర్సన్, జిల్లా ప్రజా పరిషిత్, శ్రీకాకుళం.

'ప్రజాశక్తి'కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...

ప్రగతి పథంలో సెర్ప్ - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - శ్రీకాకుళం జిల్లా (2023 -2024)

వ.సెం.	వివరములు	భౌతికం	ఆర్థికం (కోట్లలో)
1.	జిల్లాలో 48972 మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు	5,59,277	
2.	బ్యాంకు లింకేజీ సాధించిన ప్రగతి	3613	208.34
3.	YSR పెన్షన్ కానుక క్రింద లబ్ధి పొందిన కుటుంబాలు (నెలకి)	312699	84.71
4.	YSR సున్నా వడ్డీ పథకం క్రింద లబ్ధి పొందిన సంఘాలు (మూడు విడతలలో)	45954	85.56
5.	వై.ఎస్.ఆర్. ఆసరా క్రింద మూడు విడతలుగా విడుదల చేసిన మొత్తము	38205	843.96
6.	వై.ఎస్.ఆర్ చేయూత లబ్ధిదారులకు మూడు విడతలలో విడుదల చేసిన మొత్తము (ఒక్కొక్కరికి రూ.18750/-లు	170208	852.60
7.	వై.ఎస్.ఆర్ చేయూత లబ్ధిదారుల ద్వారా ప్రారంభించిన కిరాణా షాపులు	2914	29.14
8.	వై.ఎస్.ఆర్ చేయూత లబ్ధిదారుల ద్వారా ప్రారంభించిన మహిళా	2	0.42
9.	స్త్రీ నిధి ద్వారా లబ్ధి పొందిన సభ్యుల సంఖ్య As on Date	6967	44.61
10.	ఉన్నతి (SCSP/TSP) పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలు	107	0.43
11.	జగనన్నతోడు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలు (ఏడు విడతలు)	87815	89.21
12.	YSR భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2021-22) (సహజముగా మరణించిన కుటుంబాలు)	1039	10.39
13.	YSR భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2021-22) (ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలు)	38	1.82
14.	YSR భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2022-23) (సహజముగా మరణించిన కుటుంబాలు)	460	4.6
15.	YSR భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2022-23) (ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలు)	122	6.07
16.	పెరటి కోళ్ళ పెంపకం	1097	0.44
17.	రైతు ఉత్పత్తి దారుల సంఘాల మరియు సీడ్ కాపిటల్	3852	2.79
18.	మునగ నర్సరీ యూనిట్స్	21	0.06
19.	ప్రధాన మంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (PMFME)	111	3.79
20.	Seedcapital	346	1.38
21.	డ్వాక్రా బజార్ స్టాల్ సంఖ్య (7 రోజులు)	44	0.42
22.	జీవన జ్యోతి (HIV effected children)	100	0.11
23.	SEEDAP 6 జాబ్స్ ట్రైనింగ్ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ పొందుతూ ఉన్నవారు 2023-24	197	----
24.	SEEDAP 6 జాబ్స్ ట్రైనింగ్ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసినవారికి ఇచ్చిన Placements 2023-24	26	
25.	SEEDAP 6 జాబ్స్ ట్రైనింగ్ పూర్తి చేసినవారికి ఇచ్చిన Placements 2023-24	20	
26.	2 జాబ్ మేళాల ద్వారా ఇచ్చిన డైరెక్ట్ ప్లేస్‌మెంట్స్	42	

శ్రీ శ్రీకేశ్ లాఠకర్ గారు
జిల్లా కలెక్టర్ మరియు
కార్యనిర్వాహణాధికారి,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, శ్రీకాకుళం

శ్రీ డా॥ డి.వి. విద్యాసాగర్ గారు
పథక సంచాలకులు,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,
శ్రీకాకుళం

వనరులు అపారం...
అభివృద్ధికి ఆస్కారం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో సహజ వనరులకు కొదవ లేదు. మాంగనీస్, మైకా, గ్రానైట్, ఇలిమినైట్, జిర్కాన్, మోనజైట్ తదితర విలువైన ఖనిజాలు లభ్యమవుతున్నాయి. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ, సువర్ణముఖి, గోముఖి, వేగావతి, చంపావతి నదులు జిల్లాలో ప్రవహిస్తున్నాయి. జిల్లాలో 193 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరం, సుమారు 174 కిలోమీటర్ల జాతీయ రహదారి, విస్తారమైన ఏజెన్సీ ప్రాంతంతో వైవిధ్యమైన భౌగోళిక ప్రాంతం జిల్లా సొంతం. సహజ వనరుల సద్వినియోగానికి చక్కని ప్రణాళికలు రూపొందిస్తే, అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. జిల్లా ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు సహజ వనరులను పూర్తిగా వినియోగించడంపై దృష్టిసారించకపోవడంతో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది.

- సాగునీటి ప్రాజెక్టుల పూర్తితో వేలాది ఎకరాలకు సాగునీరు
- వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి
- ఓడరేవుల అభివృద్ధితో ఆర్థికాభివృద్ధికి దోహదం

జిల్లాలో 70 శాతానికి పైగా వ్యవసాయరంగంపై ఆధారపడుతున్నారు. వ్యవసాయకంగా జిల్లాను అభివృద్ధి చేయాలంటే పుష్కలంగా ఉన్న సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాలో వ్యవసాయ యోగ్యమైన భూమి 9.22 లక్షల ఎకరాలు ఉంది. ప్రస్తుతం 6.68 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉంది. మిగిలిన 2.62 లక్షల ఎకరాలు భూమి వృథాగా పడి ఉంది. జిల్లాలో ఐదు లక్షల ఎకరాల పైన వరి సాగవుతోంది. జిల్లాలో ఉన్న మొత్తం భూమిలో వంశధార కుడి, ఎడమ కాలువల ద్వారా 2.11 లక్షల ఎకరాలకు నీరందుతోంది. తోటపల్లి కాలువ ద్వారా జిల్లాలో 68 వేల ఎకరాలకు నీరందుతోంది. నారాయణపురం కాలువ ద్వారా 39,179 ఎకరాలకు సాగునీరు అందుతోంది. నదీజలాలు అందుబాటులో ఉన్న వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. వంశధార నదీ జలాల్లో జిల్లా వాటా 57.5 టిఎంసిల నీటి లభ్యత ఉన్నా 17.84 టిఎంసిల నీటిని మాత్రమే ఉపయోగించుకుంటున్నాం.

నాగావళి ద్వారా 16 టిఎంసిల నీటిని వినియోగించుకునే అవకాశమున్నా 4.5 టిఎంసిల నీటినే వాడుకుంటున్నాం. వీటితోపాటు మహేంద్రతనయ నీటిని, మడ్డువలస రిజర్వాయరు ద్వారా లభ్యమవుతున్న జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలంటే రూ.వెయ్యి కోట్లు అవసరమని జలవనరులశాఖ అధికారులు చెప్తున్నారు. అందులో వంశధార ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, ఆఫ్‌షోర్‌కు రూ.250 కోట్లు అవసరమని అధికారులు గుర్తించారు. తోటపల్లి ఆధునీకరణకు రూ.150 కోట్లు, నారాయణపురం రూ.150 కోట్లు, మడ్డువలస రెండో దశ పథకం రూ.40 కోట్లు కేటాయిస్తే అవి పూర్తవుతాయని అధికారులు చెప్తున్నారు. ఇరత మినీ రిజర్వాయర్లకు మరో రూ.200 కోట్లు కేటాయిస్తే, జిల్లా సస్యశ్యామలమవుతుందని అధికారులు భావిస్తున్నారు. వంశధార నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే నేరడి బ్యారేజీని పూర్తి చేయాల్సి ఉంది. అధికారులు ఇప్పటికే ఇందుకు సంబంధించి రూ.668 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఒడిశాతో చర్చలు జరిపి సకాలంలో నిధులు కేటాయిస్తే నేరడి కల నెరవేరుతుంది.



ఓడరేవులతో ఆర్థికాభివృద్ధికి దోహదం

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్రతీరం ఉంది. భావనపాడు, కళింగపట్నం ఓడరేవులను అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకారులకు ప్రయోజనం కలగడంతో పాటు జిల్లా అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు పెరగడానికి దోహదపడుతుంది. ఓడరేవుల నిర్మాణం, కోల్డ్ స్టోరేజీలను నిర్మించి మత్స్యకారులకు మరిన్ని మరబోట్లను అందించగలిగితే ఆదాయం రెండు, మూడు రెట్లు పెరిగి వారి జీవితాలు మెరుగుపడే అవకాశముంది. కళింగపట్నం ఓడరేవులతో శ్రీకాకుళం రోడ్డు నుంచి ప్రత్యేక రైలు మార్గం వేయాలన్న ప్రతిపాదన 20 ఏళ్ల కిందట ప్రతిపాదన వచ్చినా అమలు నోచుకోలేదు. ఓడరేవును (శ్రీకాకుళం రోడ్డు) రైల్వే లైన్‌తో అనుసంధానిస్తే రవాణ వ్యవస్థ మెరుగుపడి వ్యవసాయం, పరిశ్రమలకు ఊతం వస్తుంది. తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశముంది. ప్రజలు, ప్రభుత్వ ఆదాయం పెరిగి అంతిమంగా అది జిల్లా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు

వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉద్దానం ప్రాంతంతో పాటు ఏజెన్సీ, మైదాన ప్రాంతంలో జీడి, కొబ్బరి విస్తీర్ణం సాగుతోంది. జిల్లాలో 1.56 లక్షల ఎకరాల్లో జీడి, 36,920 ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది. జిల్లాలో కొబ్బరి పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి దశాబ్దాలు గడుస్తున్నా అమల్లోకి రాలేదు. అధిక దిగుబడినిచ్చి తుపాను తట్టుకునే తోటల కోసం పరిశోధనలు అత్యంత అవసరం. ఉద్దాన ప్రాంతంలో కొబ్బరిపీచు పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నా, ప్రభుత్వం వైపు నుంచి ప్రోత్సాహం కరువవుతోంది. జీడి పరిశ్రమ అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది.

అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్‌తో ఉపాధి

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా గిరిజనులకు మేలు చేకూరనుంది. అన్నిరకాల ఉత్పత్తులకు సరైన మద్దతు ధర నిర్ణయించి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి. జిసిసిని బలోపేతం చేసి తగినంత మేర నిధులు కేటాయించాల్సి ఉంది. పంట ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడకుండా గిరిజనులకు పరపతి సౌకర్యం కల్పించాలి. ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమవుతున్న చింతపండుకు మంచి గిరాకీ ఉంది. దీంతోపాటు పైనాపిల్ పంట బాగా పండుతోంది. వీటి నిల్వ, ప్యాకింగ్ కోసం ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడం ద్వారా గిరిజనులకు గిట్టుబాటు ధర దక్కడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అభివృద్ధే 'విజయ' లక్ష్యం

- ఉద్దానం ప్రాంతానికి స్వచ్ఛ జలాలు అందించేందుకు చర్యలు
- జెడ్‌పి ఛైర్‌పర్సన్ పి.విజయ

ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని, ఈ లక్ష్యమే తన ఉన్నతికి కారణమైందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ముందుగా 'ప్రజాశక్తి'కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నమ్మకానికి జిల్లాలో ఉన్న మంత్రులు, శాసనసభ స్పీకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందిస్తున్న సహకారం వల్ల జిల్లా సమగ్రాభివృద్ధిలో తాను భాగస్వామిగా ముందుకు సాగుతున్నానని వివరించారు.

జిల్లా అభివృద్ధికి తీసుకున్న ప్రణాళికలు ఏమిటి?

జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక పాలనా సంస్కరణలు వచ్చాయి. అందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు రూపకల్పన జరిగింది. ప్రజలకు పాలనా సౌలభ్యం మరింత చేరువైంది. జిల్లా వ్యాప్తంగా 750కి పైగా సచివాలయాలు ఏర్పాటు వల్ల వేలాది మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయి. దీంతో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలపడింది. గతంలో పర్యవేక్షణ జరగాలంటే క్షేత్ర స్థాయిలో గ్రామ కార్యదర్శి మాత్రమే అందుబాటులో ఉండేవారు. కానీ, ప్రతి గ్రామంలో 11 మంది ఉద్యోగులు అందుబాటులో సేలందిస్తున్నారు. వారికోసం కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రజలకు ఖర్చులేకుండా పారదర్శకంగా సేవలు అందుతున్నాయి.

సచివాలయాలతో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎలా ఉంది?

గతంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను మండలస్థాయి నుంచి పర్యవేక్షణ జరిగేది. దీనివల్ల ప్రజలకు ఆ పథకాలు అందుతుందని లేనిది తెలిసేది కాదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ రావడంతో పాటు పర్యవేక్షణ బాధ్యతలను పంచాయతీరాజ్ వ్యవస్థకు అప్పగించారు. దీనివల్ల ఈ వ్యవస్థ మరింత బలపడింది. ఉద్యోగుల సంఖ్య ఘననీయంగా పెరిగింది. ఇళ్ల నిర్మాణం, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాలు అర్హత ఉంటే చాలు వాటంతట అవే లబ్దిదారులకు అందుతున్నాయి. ఎక్కడా పైసా అవినీతికి ఆస్కారం లేదు. గతంలో ఎక్కడైన నిర్మాణాలు చేపడితే వారానికో పది రోజులకో మండల ఇంజినీరింగ్ అధికారి వచ్చి వెళ్లే వారు. నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయడంతో పాటు చేసిన పనులకు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయి. దీనివల్ల వ్యవస్థకు మేలు జరుగుతోంది.

అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జిల్లా పరిషత్ యాజమాన్యం పరిధి చాలా విస్తృతమైంది. ఈ వ్యవస్థలో ఆదాయ వనరులను సమీకరించుకుని వాటిని మండల, గ్రామస్థాయిల్లో అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వం నేరుగా అభివృద్ధి పనులకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తుంది. జెడ్‌పి జనరల్ ఫండ్స్, ఆర్థిక సంఘం నిధులు, ఇతర కేంద్ర, రాష్ట్ర పథకాల నిధులతో క్షేత్ర స్థాయిలో ప్రజల మౌళిక వసతులు సమకూరుస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీటి అవసరాలు తీర్చడంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున దృష్టి సారించింది. దీనివల్ల ఈ రెండు ప్రధాన సమస్యలు ఇప్పుడు గ్రామాల్లో కనిపించడం లేదు. పారిశుధ్యం మెరుగు పడడంతో ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగిస్తున్నారు.

కిడ్నీ వ్యాధి నియంత్రణకు చర్యలు ఏమిటి?

ఉద్దాన ప్రాంతం ఒకప్పుడు ఉద్యానవనం. ఇక్కడ పండే వాణిజ్య పంటలు, తీర ప్రాంతాన్ని పచ్చని తోరణంగా ఉండేవి. పర్యావరణానికి ఈ ప్రాంతం ఎంతగానో మేలు చేసేది. కానీ ఈ ప్రాంతంలో 15 ఏళ్లుగా వ్యాధులు ప్రబలి వేలాది మంది చనిపోయారు. ఈ ప్రాంతంలో ఈ వ్యాధి మూలాలను గుర్తించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చేయని ప్రయత్నం లేదు. వ్యాధికి కారణమైన మూలాలపై నేటికీ అధ్యయనాలు జరుగుతూనే ఉన్నాయి. తాగునీటి వల్లే ఈ పరిస్థితి ఎదురవుతుందని భావించి సాయిరాజ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మినరల్ వాటర్ ప్లాంట్లను నెలకొల్పి వాటి ద్వారా స్వచ్ఛమైన జలాలు అందించారు. అయితే ఇది కొన్ని గ్రామాలకే పరిమితమై ఉండేది. తర్వాత కాలంలో ఉద్దానంలోని అనేక గ్రామాలకు విస్తరించింది. ఇప్పుడు అన్ని గ్రామాల్లో శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూ.700 కోట్ల వ్యయంతో తాగునీటి ప్రాజెక్టును మంజూరు చేశారు. ఇంటింటికీ వంశధార నది జలాలను అందించాలన్నదే ఈ పథకం లక్ష్యం. పథకం దాదాపు పూర్తి కావస్తోంది. ఈ పథకం పూర్తయితే ఈ వ్యాధి నుంచి కొంతమేరకు బయట పడేందుకు వీలుంది. మరో వైపు కిడ్నీలపై పరిశోధనలు చేసేందుకు రీసెర్చ్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది అందుబాటులోకి వచ్చిన తర్వాత మెరుగైన వైద్యం అందుతుంది.

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

- మూలపేట పోర్టుతో అభివృద్ధికి కొత్త పుంతలు
- వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి శివారుకు సాగునీరు
- కొత్త పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి
- మత్స్యకారుల వలసల నివారణకు చర్యలు
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

భావనపాడు-మూలపేట పోర్టు నిర్మాణం పూర్తయితే జిల్లా అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. వెనుకబడిన జిల్లాగా పేరొందిన జిల్లాకు పోర్టు రావడం ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని చెప్పారు. పోర్టు నిర్మాణం పూర్తయితే అనుబంధరంగాలు అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పోర్టుతో పాటు జిల్లాకు మరిన్ని పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. మరోవైపు కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం పనుల్లోనూ కదలిక వచ్చిందన్నారు. జిల్లాలో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం రెండూ ఏకకాలంలో అభివృద్ధి చెందితే జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఉద్దానం రక్షిత మంచినీటి పథకం ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తి చేశామని, ఆగస్టులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించేలా పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. పలాసలో కిడ్నీ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు సంబంధించి సివిల్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. వైద్యులు, సిబ్బందిని నియమించే ప్రక్రియను పూర్తి చేసి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ప్రజాశక్తి 43 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో జిల్లా అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, వలసల నివారణ తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.

? ఉద్దానం రక్షిత మంచినీటి పథకం పనులు ఎంతవరకు వచ్చాయి? బాధిత గ్రామాల ప్రజలకు ఎప్పటిలోగా నీటిని అందించే అవకాశాలు ఉన్నాయి?

ఉద్దానం మంచినీటి పథకం పనులు దాదాపు పూర్తయ్యాయి. ట్రయల్ రన్ కూడా నిర్వహించాం. మెయిన్ ట్రంక్ లైన్, హెడ్ వాటర్‌వర్క్స్, ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు పూర్తయ్యాయి. పలాస నియోజకవర్గంలో 90 శాతం పనులు జరిగాయి. ఇంటింటికీ కుళాయిలు వేయడమూ జరిగింది. ఇచ్ఛాపురంలో కొంతమేర పెండింగ్ పనులు ఉన్నాయి. అవీ పూర్తి చేసి ఆగస్టులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ప్రారంభించేలా పనులు వేగవంతం చేస్తున్నాం.

? జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా వంశధార, ఆఫ్‌షోర్ ప్రాజెక్టులు ఒప్పందం ప్రకారం పనులు ప్రారంభం కాని పరిస్థితి నెలకొంది. నిధులు సమస్య, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఉందా?

వంశధార ప్రాజెక్టుకు సంబంధించి 87, 88 ప్యాకేజీ, హిర మండలం రిజర్వాయర్, హై లెవల్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. రిజర్వాయర్‌లో ఆరు టిఎంసిల నీటిని నింపాం. నీటిని విడిచిపెడితే ఎక్కడైనా సమస్యలు ఉంటే బయటపడతాయి. నేరడి బ్యారేజీ ప్రారంభానికి సమస్యలు ఉన్నందున, ప్రభుత్వం హిరమండలం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌కు అనుమతిచ్చింది. టెండర్లు కూడా పూర్తయ్యాయి. పనులు ప్రారంభించలేకపోవడం వాస్తవమే. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే శివారు భూములకు సాగునీరు అందించే అవకాశం ఉంది. ఆఫ్‌షోర్‌కు అదనంగా ప్రభుత్వం రూ.855 కోట్లను కేటాయించింది. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. రేగులపాడుకు సంబంధించి కొన్ని ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరలోనే పరిష్కరిస్తాం.

? ఎన్ఆర్ఇజిఎ మెటీరియల్ కాంపొనెంట్ ద్వారా జిల్లాకు అధిక మొత్తంలో నిధులు సమకూరుతున్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది నిధులు వెనక్కి మరలిపోవడమో, ఇతర జిల్లాలకు కేటాయించడమో వంటి పరిస్థితులు ఎందుకు తలెత్తుతున్నాయి?

జిల్లాలో ఉపాధి పనులకు వచ్చే కూలీలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల లేబర్ కాంపోనెంట్ కింద చెల్లించే వ్యయం ఎక్కువగా ఉంటోంది. లేబర్ కాంపొనెంట్ పెరగడంతో అందకనుగుణంగా మెటీరియల్ కాంపొనెంట్ నిధులూ పెద్దఎత్తున సమకూరుతున్నాయి. రాష్ట్రం యూనిట్‌గా మెటీరియల్ కాంపొనెంట్ నిధులు కేటాయింపు ఉన్నందువల్ల ఇక్కడ జనరేట్ అయిన నిధులను ఇతర జిల్లాలకు కేటాయించాల్సి వస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలకు ఇది నష్టదాయకమే. ఈ అంశాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లాం. మనకు దక్కాల్సిన మెటీరియల్ కాంపొనెంట్ నిధులు వస్తాయని ఆశిస్తున్నాం.

? పనుల్లేక జిల్లా నుంచి వలసలు వెళ్తున్న పరిస్థితి నెలకొంది. వలసల నివారణకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

జిల్లా నుంచి ప్రధానంగా మత్స్యకారులు వలస వెళ్తున్న పరిస్థితి నెలకొంది. వలసల నివారణ కోసం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిషింగ్ హార్బర్‌కు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన ఫిషింగ్ హార్బర్లను రెండు దశలుగా నిర్మిస్తున్నారు. ఇక్కడి హార్బర్ రెండో దశలో ఉండడం వల్ల ప్రస్తుతం పనులు మొదలు కాలేదు. ఇది పూర్తయితే మత్స్యకారుల చేపల వేటకు ఇబ్బంది ఉండదు. వలసలు తగ్గే అవకాశం ఉంది. కూలీలు కూడా అధిక సంఖ్యలో ఇతర ప్రాంతాలకు పనులు కోసం వెళ్తున్నారు. జిల్లాలో రెండో పంట లేకపోవడంతో, కూలీలు బయటకు వెళ్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రెండో పంటలకు నీరివ్వడం ద్వారా వారికీ వ్యవసాయ పనులు లభిస్తాయి. ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఇతర ప్రాంతాలకు వలసల నివారణ కచ్చితంగా సాధ్యపడుతుందని భావిస్తున్నాను.

? జిల్లాలో సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయి. నిధుల సమస్య ఏమైనా ఉందా? ఎప్పట్లోగా అందుబాటులోకి రానుంది?

కలెక్టరేట్ నిర్మాణం పూర్తికి రూ.50 కోట్లు అవసరం. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పనులు జోరందుకునే అవకాశం ఉంది. జిల్లా నిధుల నుంచి గ్రౌండ్ ఫ్లోరింగ్ పనులైనా చేయాలనుకుంటున్నాం. ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్‌కు బకాయిలు రాకపోవడంతో పనులు చేసేందుకు ముందుకు రావడం రాలేదు. కలెక్టరేట్ నిర్మాణ పనులు, నిధుల అంశాన్ని మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.

? జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?. కొత్తగా ఏమైనా పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయా? యువతకు ఉపాది అవకాశాలు ఏమైనా వస్తాయా?

జిల్లా అభివృద్ధిలో మూలపేట పోర్టు కీలకంగా మారనుంది. భూసేకరణ పూర్తి చేశాం. రహదారుల నిర్మాణం కోసం 231 ఎకరాలను సేకరించే ప్రక్రియ సాగుతోంది. నిర్మాణ పనుల టెండర్లను దక్కించుకున్న విశ్వసముద్ర ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ సముద్రంలో 200 మీటర్ల వరకు డ్రెడ్జింగ్ పనులు పూర్తి చేసింది. పోర్టు నిర్మాణం జరిగితే అనుబంధ పరిశ్రమలు, ఇతర మౌలిక సౌకర్యాలు పెరిగి ఆదాయంతో పాటు యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది. దీంతోపాటు కొవ్వాడ అణు ప్రాజెక్టు పనుల్లోనూ కదలిక వచ్చింది. ఆర్ అండ్ ఆర్ కోసం 200 ఎకరాలు కావాలని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు అడిగారు. పలాసలో ఇండస్ట్రియల్ పార్కు కోసం ఎపిఐఐసి ద్వారా 420 ఎకరాలు సేకరించాం. అందులో 60 ఎకరాల్లో కాష్యూ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాం. టెక్కలి మండలం అడ్డుకొండలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం 20 ఎకరాలను సేకరించాం. అరబిందో కంపెనీకి అనుబంధంగా శ్రేయాస్ కంపెనీ డిశాలినేషన్ యూనిట్ ఏర్పాటు కానుంది.

? వ్యవసాయంలో పంట ఉత్పాదకత, దిగుబడులు, సాగు పెంపునకు ఎటువంటి కార్యాచరణ అమలు చేయాలనుకుంటున్నారు?

రైతులకు రెండు రకాలుగా మేలు చేసే అంశాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. సబ్సిడీపై ఇన్‌పుట్స్ అందించడం ద్వారా సాగు ఖర్చుల భారం తగ్గించడం, రెండోది పండించిన పంటను కొనుగోలు చేయడం ద్వారా గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నాం. ఎరువులను పూర్తిస్థాయిలో అందించలేకపోయినా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇవ్వడం వల్ల మార్కెట్‌లో ధరలు నియంత్రణలో ఉంటున్నాయి. చిరుధాన్యాల సాగు లాభదాయకంగా ఉండడంతో వరి పంట నుంచి ఇతర లాభదాయక పంటల వైపు మళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం.

? పలాసలో నిర్మిస్తున్న కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్ ఎప్పట్లోగా ప్రజలకు అందుబాటులో రానుంది?

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్ పనులూ సంతృప్తికరంగానే సాగుతున్నాయి. సివిల్ పనులు పూర్తయ్యాయి. రాష్ట్రస్థాయిలో చేపట్టాల్సిన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం పూర్తయింది. జిల్లాస్థాయిలోనూ నియామకాలు పూర్తి చేసి ఉత్తర్వులూ ఇచ్చాం. ఆస్పత్రి కోసం వంద రకాల పరికరాలు రావాల్సి ఉండగా 70 శాతం వరకు వచ్చాయి. మిగిలినవి కూడా వస్తాయి. పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం.



స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ (ఫైల్)

ప్రతి 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్

పాలనా వ్యవస్థలో ఉద్యోగుల పాత్ర కీలకం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారే సంధానకర్తలు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెలా మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం. ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.



ఎక్కడి సమస్యలు అక్కడే

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా సమగ్రాభివృద్ధి మరింత కుంటుపడిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. జిల్లా సస్యశ్యామలం కావడానికి అవసరమైన సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి అబద్దాలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే వంశధార ప్రాజెక్టు నిర్మాణం పనులు దాదాపు 89 శాతం పూర్తి చేయడం జరిగిందని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లు అయినా ఇంతవరకు ఈ ప్రాజెక్టు కోసం పైసా ఖర్చు చేయక పోగా, కనీసం మెంటెనెన్సు నిధులు కూడా చెల్లించక ప్రాజెక్టు అస్తవ్యస్తంగా తయారైందన్నారు. గతంలో ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా వరదనీటిని మళ్లించి మూడు రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేసేందుకు డిజైన్లు రూపొందించామని అన్నారు. ఈ పనులు పూర్తి చేయడానికి నిధులు ఇవ్వకుండా మేధావులైన ఇంజినీర్ల కంటే కనీసం పరిజ్ఞానం లేని వైసిపి నాయకులు ఇప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ అని కొత్త పల్లవి అందుకున్నారని అన్నారు. ఇది కాలయాపన కోసం, ప్రజల దృష్టిని మరల్చడానికే తప్ప ప్రాజెక్టు పూర్తి చేసి రైతాంగానికి నీరందించాలన్న చిత్తశుద్ధి లేదని అన్నారు. మరో వైపు దశాబ్దాలకు పూర్వం నిర్మించిన గొట్టాబ్యారేజి మర్మమ్మతులకు నిధులు మంజూరు చేయలేని పరిస్థితి ఉందన్నారు. వర్షాలు కురుస్తున్నా శివారు భూములకు నీరందించలేక చేతులెత్తేస్తున్నారని అన్నారు. నాలుగేళ్లుగా కాలువల మరమ్మతు పనులు చేపట్టకపోవడం వల్ల ఎక్కడి కక్కడే గండ్లు పడుతున్నాయని, వాటిని పూడ్చడానికి నిధులు లేక రైతులే తాత్కాలిక మరమ్మత్తులు చేసుకోవాల్సి వస్తోందని అన్నారు. జిల్లాలో ఉన్న శాసనసభ స్పీకర్ (మిగతా 5లో)



ఎక్కడి సమస్యలు అక్కడే

(4వ పేజీ తరువాయి)

తమ్మినేని సీలతారాం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో గతంలో నిర్మించిన వయాడక్ ఇప్పుడు శిథిలావస్థకు చేరిందని, కుడి కాలువ నీరందని పరిస్థితి ఉందని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. యువతకు కొత్తగా ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఉన్న పరిశ్రమలు మూత పడుతున్నాయి. రోడ్లుపై నడవలేని పరిస్థితి ఎక్కడ చూసినా గోతులతో నిండి వాహనాలపై వెళ్లాలంటేనే భయపడుతున్నారు. సంక్షేమ పథకాలు పేరుతో ధరలను అదుపు చేయడం లేదన్నారు. నాలుగేళ్లలో జిల్లా అభివృద్ధి మరో పదేళ్లు వెనకబడిందన్నారు. దీంతో వైసిపి ప్రభుత్వం ప్రజల విస్వాసం కోల్పోయారన్నారు. ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఆమదాలవలస-శ్రీకాకుళం రోడ్డు విస్తరణ పనులకు టిడిపి ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయని అన్నారు. పనులు ప్రారంభానికి ముందే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. తరువాత ప్రభుత్వం మారడం, సిఎం జగన్ రివర్స్ టెండరింగ్ జిఒను తీసుకొచ్చారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు వెనక్కి వెళ్లి పోతాయన్న భయంతో ఆలస్యం పనులు మొదలు పెట్టి ఇప్పుడు ప్రజలకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నాటి జిఒల ప్రాతిపదికన పనులు చేపడుతున్నారని అన్నారు. పాతపట్నం నియోజకవర్గానికి ఉద్దానం ప్రాజెక్టు నీరు ఇస్తామని నమ్మించి నిధులు ఎందుకు విడుదల చేయలేక పోయారని ప్రశ్నించారు.





నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- పెరిగిన ఛీటింగ్, వరకట్న కేసులు
- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- జిల్లాలో 520 కేసులను ప్రాధాన్యతగా తీసుకున్నాం
- ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్‌పి జి.ఆర్ రాధిక అన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో వరకట్న వేధింపు కేసులు బాగా పెరిగాయని, 498 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇళ్లల్లో చోరీలు, ఛీటింగ్ కేసులు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులూ కొంతవరకు పెరిగాయన్నారు. గొడవలు, పోక్సో, అత్యాచార కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దిశ చట్టం అమలుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా కొత్త రకం సాఫ్ట్‌వేర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. కళాశాల విద్యార్థినుల కోసం మళ్లీ క్యాంపస్ కేప్స్‌ను పునరుద్ధరిస్తామని తెలిపారు. పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల నమోదు, పరిశోధన వంటి అంశాలపై 'ప్రజాశక్తి' ఇంటర్వ్యూలో వివరించారు.

? జిల్లాలో నేరాల పరిస్థితి, కేసుల నమోదు ఎలా ఉంది?

జిల్లాలో ఆరు నెలల కాలంలో చీటింగ్ కేసులు, వరకట్న వేధింపులకు సంబంధించిన కేసులు పెరిగాయి. 71 చీటింగ్, 180 వరకట్న కేసులు, ఇళ్లలో చోరీలకు సంబంధించి ఆరు కేసులు నమోదయ్యాయి. పోక్సో, అత్యాచార కేసులు కొంత తగ్గుముఖం పట్టాయి.

? ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చి మోసపోతున్న యువతకు మీరేం చెప్పదలుచుకున్నారు?

జిల్లాలో ఇటీవలి కాలంలో ఉద్యోగాల పేరుతో రూ.లక్షలు వసూలు చేయడం, ఆ తర్వాత ముఖం చాటేయడం తరుచూ జరుగుతున్నాయి. వీటిపై పోలీసు శాఖ వెంటనే స్పందించి కేసులు నమోదు చేస్తోంది. ఉద్యోగాల కోసం ఎవరికీ డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలే తప్ప ఇటువంటి తప్పుడు మార్గాల్లోకి వెళ్లొద్దు.

? గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

గంజాయి అక్రమ రవాణ, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నాం. వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నాం. జిల్లాలో ఆరు నెలల్లో ఇప్పటివరకు 15 గంజాయి కేసులు నమోదు చేశాం. జాతీయ రహదారిపైనే ఎక్కువ కేసులు పట్టుబడుతున్నాయి. ఆమదాలవలస, ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్లలోనూ రవాణా చేస్తూ దొరికారు. నిందితులను ఎప్పటికప్పుడు కోర్టులో ప్రవేశపెడుతున్నాం.

? మహిళల రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

దిశ స్టేషన్‌కు మహిళల నుంచి వచ్చే ప్రతి ఫోన్‌కు సిబ్బంది స్పందిస్తున్నారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. మహిళా పోలీసు, మహిళల అక్రమ రవాణ నిరోధక బృందం వారిని గుర్తించి భద్రంగా వారిని ఇళ్లకు చేర్చే పనిచేస్తున్నాం. కళాశాల విద్యార్థినులు, అమ్మాయిలు మగవాళ్ల ట్రాప్‌లో పడకుండా చదువుపైనే దృష్టిసారించాలి. కళాశాలల వద్ద పోలీసు వాహనాలూ కూడా ఏర్పాటు చేస్తున్నాం. కళాశాలల్లో క్యాంపస్ కేప్స్‌ను పునరుద్ధరిస్తాం.

? రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జిల్లాలో ఆరు నెలల వ్యవధిలో 160 రోడ్డు ప్రమాద కేసులు నమోదు కాగా, ఆయా ఘటనల్లో మొత్తం 170 మంది మృత్యువాత పడ్డారు. మరో 274 కేసులు నమోదు కాగా 482 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది గంటల మధ్య ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ఫేస్ వాష్, వాహనాల తనిఖీ, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. ప్రతి రెండు నెలలకోసారి నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా సమీక్షా సమావేశంలో ప్రమాదాల స్పాట్లను గుర్తించి, నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి బాధ్యతగా వ్యవహరించాలి.

? జిల్లాలో నమోదవుతున్న వేలాది కేసుల్లో ముఖ్యమైన కేసులు ఏమైనా గుర్తించారా? వాటిపై ఎటువంటి కార్యచరణను అమలు చేయనున్నారు?

జిల్లాలో 520 కేసులను అత్యంత ప్రాధాన్యత కేసులుగా గుర్తించాం. ప్రతి ఎనిమిది కేసుల పరిష్కారానికి ఒక సిఐ, ఎస్ఐతో బృందాలను ఏర్పాటు చేశాం.

? జిల్లాలో ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగాయి. వీటి నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జిల్లాలో ఆరు నెలల కాలంలో 19 సైబర్ కేసులు నమోదయ్యాయి. సైబర్ మోసాలకు చెక్ చెప్పేందుకు దిశ సైబర్ కవచ్ సాఫ్ట్‌వేర్ మిషన్‌ను తీసుకొచ్చాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా పోలీసు కార్యాలయంలో దిశ సైబర్ కవచ్ మానిటర్ ఏర్పాటు చేశాం. మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైబర్ మానిటర్‌కు కనెక్ట్ చేసి స్కాన్ చేస్తే అందులో ఉన్న వైరస్, సైబర్ మాల్వార్‌తో తెలియకుండా ఇన్‌స్టాల్ అయిన యాప్‌లను గుర్తించి తొలగించుకునే సౌకర్యం ఉంది. ఎవరైనా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.

? ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల పరిస్థితి ఎలా ఉంది? అధిక శాతం కేసులు నీరుగారిపోతున్నాయనే విమర్శలు వస్తున్నాయి?

జిల్లాలో ఆరు నెలల కాలంలో 40 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. వాటిలో పది కేసులు పరిశోధనలో ఉండగా, మిగిలిన కేసులు కోర్టు పరిధిలో ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి కేసులు నీరుగారే పరిస్థితి లేదు. ముఖ్యమైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చేస్తున్నాం.

? ఇటీవలి కాలంలో విస్తృతంగా పోలీస్ స్టేషన్లను తనిఖీలు చేస్తున్నారు. వాటిలో గుర్తించిన లోపాలు ఏమిటి, సిబ్బందికి ఏం సూచనలు చేస్తున్నారు?

సాధారణ తనిఖీల్లో భాగంగానే పోలీసు స్టేషన్లను సందర్శించడం జరగుతోంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల తనిఖీలు ప్రతి ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులు వంటి అంశాలపై సిబ్బంది సూచనలు చేస్తున్నాం.

? పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. మహిళా పోలీసు సిబ్బంది అందరికీ ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించాం. 40 ఏళ్లు దాటిన పోలీసు సిబ్బందికి వైద్య తనిఖీలు చేయించాం. గుండె, కేన్సర్ వ్యాధులతో బాధపడుతున్న గుర్తించి, మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు సిఫార్సు చేశారు. ఆరోగ్యంపై వారు నిర్లక్ష్యంగా చేయకుండా సూచనలు చేశాం. పోలీసు కుటుంబాలకు అందుబాటులో ఉండేలా క్యాంటీన్‌ను ఎచ్చెర్ల నుంచి జిల్లా కేంద్రానికి తీసుకొచ్చాం.

వృత్తిదారుల బతుకులు దుర్భరం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

చేతివృత్తిదారుల బతుకులు దుర్భరంగా మారాయి. ఇప్పటికే చేనేత, కుమ్మరి, కమ్మరి వృత్తులు అంతరించేపోయే దశలో ఉన్నాయి. స్వర్ణకార వృత్తి సహితం చివరిదశలో ఉంది. ఇక మేదర, వడ్రంగి, క్షౌర, రజక, మత్స్యకార వృత్తులదీ అదే పరిస్థితి. ఇక మేదర, వడ్రంగి, క్షౌర, రజక, మత్స్య, కల్లుగీత లాంటి వృత్తులవారు చావలేక, బతకలేక, ఒడ్డున పడలేక చేపపిల్లలా కొట్టుమిట్టాడుతున్నారు. సరళీకరణ, ఆర్థిక విధానాలు ఏ చేతివృత్తినీ వదల్లేదు. జిల్లాలో 193 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉంది. వందలాది మత్స్యకార గ్రామాలున్నాయి. జిల్లాలోని మత్స్యకారులు నేటికీ సాంప్రదాయ వృత్తిపైనే ఆధారపడుతున్నారు. సముద్రంలో మరబోట్లతో ఐదు నుంచి పది కిలోమీటర్లు దూరం చేపల వేటకు వెళ్లినా వారికి మత్స్యసంపద లభించడం లేదు. పెద్దపెద్ద బోట్లు, మోటారు పడవలు రావడంతో 15 కిలోమీటర్లలోపు మత్స్య సంపద లభించడం లేదని మత్స్యకారులు చెప్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, ఎక్కువ రోజులు సముద్రంలో ఉండడంతో చర్మ, కంటి సంబంధిత, ఊపరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో మత్స్యకారులు స్వగ్రామంలో ఉపాధి దొరకక, గుజరాత్, బంగ్లాదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాలకు చేపల వేటకు వలసపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వమే వీరికి రాయితీపై చేపల వలలు, బోట్లుతో పాటు, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాల్సి ఉంది. దీంతో చేపలను ఇక్కడే నిల్వచేసి, ఎగుమతి చేయడం ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించొచ్చు. ప్రభుత్వం ఆ పని చేయడం లేదు.

కుమ్మరి, మేదరి, వడ్రంగి ఈ మూడు వృత్తులు ఒకే విధంగా ఉన్నాయి. ప్రధానంగా స్టీల్, ప్లాస్టిక్, సిల్వర్(అల్యూమినియం), సింథటిక్, తదితరాలతో ఆకర్షణీయమైన వస్తువులు వాడుకలోకి వచ్చేసరికి పై మూడు వృత్తులు తరతమ భేదాలతో ఒకే స్థితిలో ఉన్నాయి. 'పెళ్లి సమయంలో అవిరేడు కుండ- చనిపోయినప్పుడు కొరివి కుండ' తప్ప మరో ఉపయోగంలేదు. కుమ్మరి వృత్తికి ప్లాస్టిక్ వస్తువుల ద్వారా, సింథటిక్ తలుపులు వచ్చాక వడ్రంగులకు అసలు పనేలేదు.

చేనేత పరిస్థితి పరిశీలిస్తే దేశంలో వ్యవసాయం తరువాత అతిపెద్ద వృత్తి. కాని చిన్నచేపను పెద్ద చేప, పెద్ద చేపను సొరచేప, సొరచేపను తిమింగళం తినేసినట్లు కుంట మగ్గాలను మరమగ్గాలు, మరమగ్గాలను జెట్ మగ్గాలు, జెట్ మగ్గాలను కంప్యూటర్‌తో నడిపే అధునాతన మగ్గాలు రావడంతో సాంప్రదాయక మగ్గాలు అన్నీ మూలనపడ్డాయి. అందుకే సిరిసిల్ల, కరీంనగర్, నల్గొండ లాంటి ప్రాంతాల్లోనే కాకుండా మన జిల్లాలో అప్పాపురం, బొద్దాం లాంటి చోట్ల కూడా చేనేత ఆకలిచావులు నాడు సంభవించాయి. పొందూరు, కొరసవాడ, బొంతలకోడూరు లాంటి ప్రసిద్ధ చేనేత కేంద్రాలు నేడు వెలవెలబోతున్నాయి. ఆ కార్మికులందరూ వలసలు పోయి అక్కడ కూలీ, నాలీ (మట్టిపనులు) చేసుకుని బతుకు ఓడను ముందుకు లాకెళ్తున్నారు. ప్రభుత్వం వీరందరి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రుణాలు ఇవ్వక, సబ్సిడీపై నూలు,ధారం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పొందూరు ఖాదీకి ప్రపంచ ఖ్యాతి ఉన్నా ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలనుకొనుగోలు చేయాల్సి ఉంది. ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప, వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు.

ఇత్తడి వస్తువును యంత్రంతో పాలిష్ చేస్తున్న కార్మికుడు

ఇక కల్లుగీతవృత్తి పరిస్థితి చూస్తే తాగడానికి నీరు దొరకని రోజుల్లో ఇంటికో బెల్టుషాపు, విదేశీ మద్యం ఏరులైపారుతోంది. సనాతన కల్లుగీతవృత్తి ఇబ్బందుల్లో పడే పరిస్థితి వచ్చింది. ఈ వృత్తి కూడా నాశనం అయ్యే పరిస్థితి దాపురించింది. కల్లుగీత కార్మికులు వేరే పనుల్లోకి వెళ్లే పరిస్థితి మున్ముందు దాపురించనుంది.

(మిగతా 7లో)

పాలకుల చిత్తశుద్ధి లోపం...

● సాగునీటి వనరుల వినియోగంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
● మద్దతు ధర లేక జీడి రైతు దోపిడీ

జిల్లా అభివృద్ధికి శాపం

● జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలి
● కొవ్వాడ అణుపార్కును రద్దు చేయాలి
● ప్రజా ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం
● సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో వనరులున్నా, అభివృద్ధిలో వెనుకబాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, పాలకుల చిత్తశుద్ధి లోపమే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. జిల్లాలోని నాగావళి, వంశధార, బాహుదా, మహేంద్రతనయ నదుల నీటిని ఉపయోగించుకోగలిగితే జిల్లా మొత్తం భూములకు రెండు పంటలకు నీరు ఇవ్వవచ్చని చెప్పారు. వాటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతోందన్నారు. వంశధార నదిలో మన జిల్లా వాటా 52.5 టిఎంసిలు కాగా, మనం వినియోగిస్తున్నది 17.5 టిఎంసిలు మాత్రమేనని తెలిపారు. 35.5 టిఎంసిల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. వాటిని వాడుకో గలిగితే జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయొచ్చన్నారు. రెండో దశ ప్రారంభించి 23 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ అది పూర్తి కాలేదని, అది పూర్తయితే ఎడమ కాలువ పరిధిలోని 1.47 లక్షల ఎకరాలను స్థిరీకరించవచ్చని చెప్పారు. కుడి కాలువ పరిధిలో 20 వేల ఎకరాలకు మరో ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోవడంతో ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదని తెలిపారు. నేరడి వద్ద వంశధారపై బ్యారేజీ నిర్మించి ఇచ్చాపు రం వరకు నీరందించాలన్నారు. బ్యారేజీ నిర్మించకుండా ప్రభుత్వం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఫలితం ఉండదని చెప్పారు. ఇప్పటికే కాలువలపై ఉన్న అనేక ఎత్తిపోతల పథకాలు మూతపడుతున్నాయని గుర్తుచేశారు. నాగావళి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీరు అందించడం కోసం కాలువలను ఆధునీకరించాలన్నారు. ఇది కూడా దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉండడంతో చివర భూములకు నీళ్లు వెళ్లడం లేదని చెప్పారు. మడ్డువలస ప్రాజెక్టుని విస్తరించడం ద్వారా మరో 11 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. అది కూడా నిర్మాణ దశలోనే ఉందన్నారు.

తోటపల్లి కాలువలు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. వీటితోపాటు ఇచ్ఛాపురం వద్ద బాహుదా నదిపై ఉన్న 11 ఓపెన్ హెడ్ ఛానళ్లకు దశాబ్దాల నుంచి పనులు చేయకపోవడం వల్ల చివర భూములకు నీళ్లు వెళ్లడం లేదన్నారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 15 ఏళ్లు అయినా ఇప్పటికీ సగం పనులు కూడా పూర్తి కాలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నందిగాం, మెళియాపుట్టి, టెక్కలి, పలాస మండలాలకు సాగునీరుతో పాటు పలాసకు తాగునీరు కూడా అందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుని సత్వరమే ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు జిల్లాలో అనేక జీవ గడ్డలు, కాలువల ద్వారా లభ్యమవుతున్న నీటిని వినియోగించుకోలేకపోతున్నామని, మొత్తం నీటిని ఉపయోగించుకుంటే జిల్లాలో ప్రతి సెంటు భూమికీ నీరు అందించవచ్చని చెప్పారు. ప్రభుత్వమే ఎత్తిపోతల పథకాల మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసి, పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

కొవ్వాడ అణుపార్కును రద్దు చేయాలి

బిజెపి ప్రభుత్వం కొవ్వాడలో అణుపార్కు పెడుతున్నట్లు ప్రకటించిందన్నారు. కొవ్వాడలో అణుపార్కు పెట్టడమంటే జిల్లాలో అణుబాంబు పెట్టడమేనన్నారు. ఏ చిన్న ప్రమాదం సంభవించినా అటు ఒడిశాలోని ఛత్రపూర్ నుంచి ఇటు కాకినాడ వరకు సర్వ జీవకోటి నాశనం అవుతుందని తెలిపారు. అణు విద్యుత్ కేంద్రం నుంచి విడుదలయ్యే రేడియోధార్మికత వల్ల భూమి, నీరు, గాలి, ఆహార పదార్థాలు విషతుల్యం అవుతాయన్నారు. అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అణువిద్యుత్ కేంద్రాలు మూసివేస్తుంటే ఇక్కడ ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

కొవ్వాడ అణు పార్కుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన వంశధార నిర్వాసితులకు 2013-భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా సాగు చేస్తున్న నారాయణపురం రైతులకు పట్టాలివ్వాలన్నారు. జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే నదీ జలాలు వినియోగం, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి జరగాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

జిల్లాలోని 30 మండలాల్లో సుమారు లక్ష మంది గిరిజనులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 50 శాతానికి పైగా ఉన్న గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఏరియా లేకపోవడంతో గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలన్నారు. జిల్లాల పునర్విభజనతో సీతంపేటలోని ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాలోకి వెళ్లిపో వడంతో, జిల్లాలో ఐటిడిఎ లేకుండా పోయిందన్నారు. గిరిజన ఉత్పత్తుల కొనుగోలుకు జిసిసిలు సక్రమంగా పనిచేయకపోవడంతో, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

దోపిడీకి గురవుతున్న జీడి రైతులు

జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా జీడి పంట సాగవుతోందని తెలిపారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర దోపిడీ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం జీడీకి ఎందుకు మద్దతు ధర ప్రకటించడం లేదని ప్రశ్నించారు. 2018లో 80 కేజీల జీడిపిక్కల బస్తా రూ.14 వేలు ఉంటే, నేడు రూ.ఏడు వేలకు పడిపోయిందని, దోపిడీ ఎంత తీవ్రంగా ఉందో దీని ద్వారానే అర్థమవుతోందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని 80 కేజీల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించి, రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

స్టేడియం... డ్రైనేజీ

జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియాన్ని గత టిడిపి ప్రభుత్వం ఆధునీకరణ పేరుతో కూల్చివేసిందని, నేటికీ దాని నిర్మాణం పూర్తి కాలేదన్నారు. జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన స్టేడియం నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు గతేడాది జూలైలో సిఎం జగన్ ప్రకటించినా, నేటికీ అతీగతీ లేకుండా పోయిందని విమర్శించారు.

మైదానం లేకపోవడంతో క్రీడాకారులు, వాకర్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో, వర్షం వస్తే నగరమంతా నదిలా తలపిస్తోందన్నారు. నగరంలోని మురుగునీరు నాగావళి నదిలో చేరడం, అదే నీటిని ప్రజలు తాగుతుండడంతో అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు.

జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి

నేటికీ జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లేదన్నారు. న్యూరాలజీ, గుండె సంబంధిత వ్యాధులు, పీడియాట్రిక్ సర్జరీలు తదితరాలకు విశాఖ రిఫర్ చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గుండెనొప్పి, యాక్సిడెంట్స్ అయిన వారికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం విశాఖ వెళ్లే లోగా వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించాలన్నారు. కిడ్నీ రీసెర్చ్, మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో సుమారు 30 వేల మంది ఇఎస్ఐ కార్మికులున్నారని తెలిపారు. వారి నుంచి సుమారు నెలకు రూ.కోటి ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని చెప్పారు. కానీ, కార్మికులకు ఇఎస్ఐ వైద్యం అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. జిల్లాలో వంద పడకల ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని పోరాటాలు చేపడుతున్నా, నేటికీ పాలకులు నిర్మించడం లేదని విమర్శించారు. దీంతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా కార్మికులందరికీ ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వృత్తిదారుల బతుకులు దుర్భరం

(6వ పేజీ తరువాయి)

క్షౌర, రజక లాంటి సేవావృత్తులు కూడా ప్రపంచీకరణ విధానాల వల్ల కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా అధునాతనమైన బ్లేడ్లు, రేజర్లు మంచి టెక్నాలజీతో కూడిన వాషింగ్‌మిషన్లు (బట్టలు ఉతకడమేకాదు ఆరెయ్యడం కూడా చేస్తున్నాయి) రావడంతో ఈ రెండు వృత్తులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఇంకా ఇది చాలదన్నట్లు ఈ వృత్తుల్లోకి అగ్రవర్ణాలవారు, పెట్టుబడిదారులు కూడా ప్రవేశించడంతో ఆయా వృత్తుల్లో ఆ వృత్తిదారులే కూలీలుగా మారే పరిస్థితి దాపురిస్తోంది. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో ఈ రెండు వృత్తులు చేసేవారికి సరైన ఆర్థిక ప్రోత్సాహంలేదు. సామాజిక దాడులు, దౌర్జన్యాలతో పాటు సాంఘిక బహిష్కరణ చేస్తుండడంతో వృత్తిదారులు ఈ వృత్తులను వదిలి వేరే భవన నిర్మాణం, మట్టిపని, ఆపార్టుమెంట్లలో కాపలాదారులుగా మారుతున్నారు.

చిన్నచిన్న వృత్తులుగా చెప్పుకుంటున్న తెలకలి, గొడగలి, యాత, పూసల, దాసరి, గంగిరెద్దుల తదితర వృత్తులన్నీ ప్రపంచీకరణ దాటికి తునాతునకలై కనుమరుగవ్వడానికి కొద్దిదూరంలో ఉన్నాయి. ఈ వృత్తుల ఉత్పత్తులకు విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థల ఉత్పత్తులు ఒక మహా ప్రవాహంలాగా మన మార్కెట్‌లను ముంచెత్తుతున్నాయి. విదేశీ వస్తువుల పోటీని తట్టుకునే సామర్థ్యం మనవృత్తులకు లేదు. ప్రభుత్వాలు కూడా సరైన ప్రోత్సాహం అందించడంలేదు. రెండు దశాబ్దాల క్రితం సరళీకరణ విధానాలు వల్ల దేశం బాగా అభివృద్ధి చెందుతుందని, కొత్త సాంకేతిక అభివృద్ధి వచ్చి వృత్తులు, వృత్తిదారుల అభివృద్ధి చెందుతారని, ఉపాధి, ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని వట్టి డబ్బా కొట్టారు పాలకులు. కానీ దీనివల్ల పేదరికం, ఆకలి, నిరుద్యోగంతో పాటు వృత్తిదారుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రభుత్వాలు స్పందించి వృత్తులకు రక్షణ, హక్కులు కల్పించబడాలి. వృత్తుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలి. ఇప్పుడున్న వెనుకబడిన తరగతుల సహకార సంస్థను(బిసి కార్పొరేషన్ను) ఆర్టిజన్స్ కార్పొరేషన్‌గా మార్చాలి. వృత్తులకు నీరు, కరెంటుతో పాటు ముడిసరుకులు ఇవ్వాలి. వృత్తులకు మార్కెట్ భద్రత కల్పించాలి. విదేశీ బహుళజాతి సంస్థ ఉత్పత్తులపై ఆంక్షలు విధించాలి. బడ్జెట్‌ను బాగా పెంచాలి. వీరికోసం ప్రత్యేకంగా కొన్ని నిర్దిష్ట చర్యలు చేపట్టి, సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేయాలి. లేకపోతే రానున్నకాలంలో ఆ కొద్దిపాటి వృత్తులు కూడా నాశనం అవుతాయి. వృత్తిదారుల ఆత్మహత్యలు కూడా కొనసాగుతాయి.

అభివృద్ధి జాడ లేదు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బి.సత్యవతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కీర్తిశేషులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేశారని, అందులో భాగంగానే వంశధార రెండో పేజ్, మడ్డువలస, ఆఫ్‌షోర్ రిజర్వాయర నిర్మాణం, నారాయణపురం ఆధునికీకరణకు నిధులు ఇచ్చి తోడ్పాటు అందించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. వైఎస్ఆర్ కుమారుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తండ్రి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టున్నీ పూర్తి చేస్తాడని జిల్లా ప్రజలు ఆశపడ్డారని అన్నారు. కానీ, గత ప్రభుత్వం చేసిన పొరపాట్లనే తామూ చేస్తామని చెప్పినట్లు ఉంది ఇప్పటి పాలన. సంక్షేమం అంటున్నారు. దానివల్ల ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చి పని చేయడం మానేస్తారన్న భయం వెంటాడుతోందన్నారు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయమేనని అన్నారు. అవసరమున్న వారికి ఆపన్న హస్తం అందించాలి. అలాగే శాశ్వతమైన అవసరాలను పక్కన పెట్టి తాత్కాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నా రని విమర్శించారు. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగానే జిల్లాలో ప్రాజెక్టులకు ఈ దుస్థితి కారణమైందన్నారు. పాలనా పరంగా తన మార్కు చూపించాలన్న ఆలోచన ఉన్నా దానివల్ల ప్రజలకు ఏం మేలు జరుగుతోందా? అని రాజశేఖరరెడ్డి ఆలోచించేవారని అన్నారు. సంక్షేమం పేరుతో ఈ నాలుగేళ్లలో అభివృద్ధిని పక్కన పెట్టేశారన్నారు. దీంతో ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని, వాటి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించాలని అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రైతులపై నిర్లక్ష్యం వహించారని, ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో అన్ని తరగతుల వారూ నిర్లక్ష్యానికి గురవుతున్నారని చెప్పారు. రాజన్న రాజ్యం తీసుకొస్తానని చెప్పిన జగన్మోహనరెడ్డి ఆయన తండ్రి అడుగు జాడల్లో నడవాలన్నారు. వ్యక్తి ప్రయోజనా లకంటే సామాజిక అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నా రు. రానున్న రోజుల్లో తిరిగి కాంగ్రెస్ కు ప్రజలు ఆదరిస్తారని అన్నారు.

PRAJASAKTI 43rd Anniversary
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బురగాం పంచాయతి తెలుగుదేశం
కుటుంబ సభ్యులు, నాయకులు,
వార్డు మెంబర్లు, కార్యకర్తలు,
ప్రజలకు 'ప్రజాశక్తి '43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
బొడ్డు రాజేశ్వరి అప్పారావు
సర్పంచ్, బురగాం గ్రామ పంచాయతి
కంచిలి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి
PRAJASAKTI 43rd Anniversary
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం
అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
ఆమదాలవలస.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43rd Anniversary
పేద, బడుగు,
బలహీన వర్గాల
అభ్యున్నతికి పాటుపడుతున్న
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
సందర్భంగా
శుభాకాంక్షలు
తెలుపుతూ...
డా॥ జి.జయదేవి
M.Sc, B.Ed, BL
ICDS PD, Srikakulam Dist.
శ్రీమతి జి.శోభారాణి
ICDS PO , శ్రీకాకుళం అర్బన్
సూపర్‌వైజర్స్,
సీనియర్ అసిస్టెంట్స్
కంప్యూటర్ ఆపరేటర్స్
మరియు కార్యాలయ సిబ్బంది
శ్రీకాకుళం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'
అనే నినాదంతో పేద ప్రజలకు,
బడుగు బలహీన వర్గాలకు,
కార్మికులకు అండగా ఉంటూ...
నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ...
అందరి మన్ననలు పొందుతున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ మాదిన రజని, ధనుంజయం
సర్పంచ్, మండపల్లి పంచాయతీ కంచిలి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం
నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
కె. కవిత
సహాయక సంచాలకులు, శ్రీకాకుళం.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ.

ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...
ప్రొ॥ ఎన్.విజయకుమార్
సెల్ : +91 9440121624
VEC
విజయ్
ఇంజినీరింగ్ కార్పొరేషన్
పొట్టి శ్రీరాములు జంక్షన్, కళింగరోడ్, శ్రీకాకుళం - 535 001,
ఆంధ్రప్రదేశ్, ఫోన్ : 08942-226624
E-mail : viajengineeringcorporation@gmail.com


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి
PRAJASAKTI 43rd Anniversary
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల
అభ్యున్నతి కోసం నిరంతరం
అక్షర సమరం చేస్తున్న
ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
ఆమదాలవలస.

జనసేన
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'
అనే నినాదంతో పేద ప్రజలకు,
బడుగు బలహీన వర్గాలకు,
కార్మికులకు అండగా ఉంటూ...
నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ...
అందరి మన్ననలు పొందుతున్న
'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
లోళ్ళ రాజేష్
కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత,
ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు
కవిటి గ్రామం, కవిటి మండలం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
కోమలి మల్టీ స్పెషాలిటీ డెంటల్
క్లినిక్ & ఇంప్లాంట్ సెంటర్
ఫోన్: 94405 45839
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు
హెల్త్ కార్డు ద్వారా క్యాష్ లెస్ దంత వైద్యం.
EHS-SCHEME
డా॥ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్
Dr. రేఖ పైడి M.D.S.,
Periodontist & Implantologist
రైతుబజార్ జం॥ సంజీవిని హాస్పటల్ ప్రక్కన, డే & నైట్, శ్రీకాకుళం.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి
PCPNDT, DM&HO, SRIKAKULAM.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా ప్రయోజనకర వార్తలతో
చైతన్యమైన వ్యాసాలతో
ప్రజల పక్షాన నిలబడి నేడు
43వ వార్షికోత్సవంలోకి అడుగిడుతున్న
ప్రజాశక్తికి
ఇవే మా శుభాకాంక్షలు...
యలమంచి నీలయ్య
AMC వైస్ ఛైర్మన్, బైరిపురం గ్రామం, కవిటి మండలం.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా జిల్లా ప్రజలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చామని, ప్రతి ఇంట్లో ప్రభుత్వం ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా వారికి అండగా నిలిచామని వైసిపి జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. జిల్లా సమగ్రాభి వృద్ధిలో భాగంగా ఈ ఆరేళ్ల కాలంలో రూ.6 వేల కోట్లు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదలందరిని ఆర్థికంగా పైకి తీసుకురావాలన్న ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక్కో నియోజకవర్గానికి రూ.600 నుంచి రూ.700 కోట్లకు తక్కువ కాకుండా ప్రజల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందిన అన్నారు. గ్రామాల్లో ఆర్థిక పరిస్థితులు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు విధాన పరమైన నిర్ణయాలను సిఎం చేపట్టారని అన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని అనానగ్రఉ.మేనిఫెస్టోలోని హామీలను 95 శాతం అమలు చేశామని అన్నారు. అవినీతి లేని పాలన అందిస్తూ... అట్టడుగు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పనిచేస్తూ గౌవరం పొందామన్నారు. జిల్లాలో ఉద్దానానికి తాగునీటి ప్రాజెక్టు, కిడ్నీ రిసెర్చ్ ఆస్పత్రి, టెక్కలిలో మూలపేట పోర్టు, నరసన్నపేటలో స్కిల్ డవలప్‌మెంట్ కళాశాల, ఎచ్చెర్లలో బుడగట్లపాలెం హార్బర్, ఆమదాలవలస పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ స్టేడియంను మంజూరు చేశామన్నారు. ఇప్పటికే పాతపట్నం, నరసన్నపేట రోడ్డు విస్తరణ పూర్తి చేశామన్నారు. వంశధారపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేశామన్నారు.



43 ఏళ్ల అక్షర ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా, ఆ పేరుతో గాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి సుమారు 13 ఏళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం.

అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్ణప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న దానికి నిలువుటద్దం. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయ మనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ వ ్ర తి క్ లో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. తర్వాత కాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి.

2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ఠ, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది.

మరో మలుపు

సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

'ప్రజాశక్తి'కే ప్రత్యేకం

2005 ఆగస్టులో ప్రజాశక్తి రజతోత్సవాలకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పత్రిక వార్షికోత్సవానికి ప్రధాని హాజరు కావడం అదే ప్రథమం. నేటికీ ఆ ప్రత్యేకత ఏ పత్రికకూ లభించలేదు.

విభిన్న శీర్షికలు

2005 తర్వాత రాష్ట్రంలోని పలు టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. పేజీ మేకర్ నుంచి క్వార్క్‌లోకి మారింది. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, నేడు 12 పేజీలకు పెరిగింది. అందరు పాఠకులను ఆకట్టుకోవడానికి, ఇంటిల్లిపాదీ చదువుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వస్తున్నాయి. జోష్, రూపాయి, డాక్టర్ స్పెషలిస్ట్, నివాసం, దీపిక, సైటెక్, అగ్రిప్లస్, జర్నీ, ఫోకస్ వంటి ప్రత్యేక శీర్షికలతో అన్ని వర్గాల పాఠకులనూ అమితంగా ఆకట్టుకుంటోంది. పత్రికను మరింత నాణ్యతగా తీసుకొచ్చేందుకు సిటిపి మిషన్లను వినియోగిస్తోంది. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది.

ప్రజా జర్నలిజానికి ప్రతీక

పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక క్యాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఉన్న పరిమితులు నేరుగా చెపుతూనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి సదా కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది.

కొత్త యంత్రం... నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొచ్చింది. పార్టీ సంబంధమైన వార్తలనూ ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాత మిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్ సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉనన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా.

ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బి.టి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు. ఆఫ్ సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పట్నుంచీ సాంకేతికం గానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా, పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికల వారూ హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పట్నుంచి నెల రోజుల పాటు మోటూరు హనుమంతరావు, ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెల రోజులూ ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. పలు ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో, కవరేజీ కూడా మెరుగైంది.

మత్స్యకారుల్లో ఆగని వలసలు

- ఫిషింగ్ హార్బర్ అంటూ ఊరింపు
- ఒట్టిమాటగానే మిగిలిన జెట్టీల నిర్మాణం
- సువిశాల తీరంలో కోల్డ్ స్టోరేజీకి నోచని వైనం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర విశాలమైన సముద్రతీరం జిల్లా ప్రత్యేకం. ఖనిజ తవ్వకాలు, అణుపార్కు, పోర్టు నిర్మాణం పేరుతో తీరం ఒక్కొక్క ప్రాంతం కార్పొరేట్ పరమవుతోంది. దీనికితోడు రసాయనిక, కాలుష్య కారక పరిశ్రమలు సముద్రంలోకి విడుదల చేసే వ్యర్థాలతో మత్స్య సంపద క్షీణిస్తోంది. ఇది చేపల వేటపై తీవ్ర ప్రభావం చూపి, మత్స్యకారుల వలసలకు దారితీస్తోంది. కార్పొరేట్లకు తీర ప్రాంత భూములను కట్టబెడుతున్న ప్రభుత్వం జెట్టీలు కడతాం, హార్బర్లు నిర్మిస్తామంటూ మత్స్యకారులను ఊరిస్తోంది. చేపలను నిల్వ చేసుకునే కోల్డ్ స్టోరేజీకి జిల్లాలో దిక్కు లేకుండా పోయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 19వ తేదీన మూలపేట పోర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన రోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలోని ఫిషింగ్ హార్బర్‌కూ శంకుస్థాపన చేశారు. పోర్టు పనులు చకచకా సాగుతుంటే, హార్బర్ ఊసే లేదు. మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతోంది.

జిల్లాలో 11 తీర ప్రాంత మండలాల పరిధిలో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో 1,46,192 మంది జనాభా, 46,580 కుటుంబాలు ఉన్నాయి. మూడు దశాబ్దాల కిందట వరకు ఇందులో 80 శాతం కుటుంబాలు చేపల వేటపై బతకగా, మిగిలిన 20 శాతం కుటుంబాలు వ్యవసాయం, ఇతర వృత్తులు, కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం మత్స్యకారుల జీవన స్థితిగతులన్నీ తారుమారయ్యాయి. ఇందులో చేపల వేటకు వెళ్తున వారి సంఖ్య 13 నుంచి 15 వేలు మాత్రమే ఉంది. చేపల వేట సరిగా సాగక వేలాది మంది మత్స్యకారులు గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, కేరళ రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. అక్కడ బోటు యజమానుల వద్ద కూలీలుగా పనిచేస్తున్నారు. గుజరాత్‌లోని ఒక్క వీరావల్ ప్రాంతంలోనే జిల్లాకు చెందిన మత్స్యకారులు సుమారు మూడు వేల మంది ఉన్నారు. జిల్లాలోని తీర ప్రాంతంలో చేపలు దొరక్కపోవడంతో వేలాది మంది మత్స్యకారులు ఏకంగా చేపల వేట మానుకుని ఇతర వృత్తుల్లోకి వెళ్లిపోయారు. రోడ్డు వెంబడి టోపీలు, ఊయళ్లు అమ్ముకుని బతుకుతున్నారు. మరికొందరు పెయింటింగ్ పనులు చేస్తున్నారు. కొంతమంది గ్రామాల్లోనే ఉంటూ ఆటోలు, ప్రయివేట్ వాహనాలకు డ్రైవర్లుగా వెళ్తున్నారు. ఇలా వేలాది మంది మత్స్యకారులు చేపల వేటకు దూరమవుతున్నారు.

ఫిషింగ్ హార్బర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సాగరమాల ప్రాజెక్టుల్లో భాగంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని 2020లో నిర్ణయించారు. ఇందు కోసం రూ.365.81 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన డబ్బులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. హార్బర్ నిర్మాణానికి 42 ఎకరాలు అవసరమవుతుందని అధికారులు గుర్తించారు. 2020లోనే భూసేకరణ పూర్తి చేశారు. అదే సంవత్సరం గ్రామంలో పర్యవరణ మదింపు చేశారు. హార్బర్ నిర్మాణ వ్యవహారాలను ఎపి మారిటైం బోర్డు పర్యవేక్షిస్తోంది. గతేడాది మేలో టెండర్లు పిలిచిన ప్రభుత్వం, విజయవాడకు చెందిన విశ్వ సముద్ర ఇంజినీరింగ్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. ఈ ఏడాది మే నాటికి మొదటి దశ పూర్తి చేస్తామని టెండర్లను ఖరారు చేసిన సమయంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు నిర్మాణానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

జెట్టీలు ఒట్టిమాటేనా ?

జిల్లాలో మత్స్య సంపదను నిల్వ చేసేందుకు ఎక్కడా కోల్డ్ స్టోరేజీలు లేవు. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం, రాళ్లపేటలో జెట్టీ, కవిటి మండలం ఇద్దివానిపాలెంలో జెట్టీ, సోంపేట మండలం బారువలో జెట్టీ, వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవుల-మంచినీళ్లపేట జెట్టీ నిర్మాణం పనులు ముందుకు కదలడం లేదు. గతంలో బారువ, నువ్వలరేవు తదితర తీరాల్లో ఏర్పాటు చేసిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

త్యాగాలకు ఫలితం దక్కేనా?

- చకచకా మూలపేట పోర్టు పనులు
- నిర్వాసితులకు పూర్తిస్థాయిలో అందని పరిహారం

ప్రజాశక్తి- నౌపడ

ఎన్నో ఏళ్ల నాటి భావనపాడు పోర్టు కలను మూలపేట పోర్టుగా నామకరణం చేసి ఈ ఏడాది ఏప్రిల్ 19న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. 24 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న పోర్టుకు రూ.4,362 కోట్ల వ్యయం వెచ్చించి ప్రారంభించిన పనులు చకాచకా సాగుతున్నాయి. ఎపి మారిటైమ్ బోర్డు ఆధ్వర్యాన విశ్వసముద్ర కాంట్రాక్టు సంస్థ ద్వారా పోర్టు నిర్మాణ పేనులు చేపడుతున్నారు.

సంతబొమ్మాళి మండలం మూలపేటలో 24 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కోట నిర్మించి దాన్ని వంద టన్నుల సామర్థ్యంగా భవిష్యత్‌లో విస్తరించాలని యోచిస్తోంది. రెండేళ్లలో పోర్టు నిర్మాణం చేసి పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు వ్యాపార లావాదేవీలు ప్రారంభించేందుకు చకచకా పనులు ముమ్మరం చేసింది. ఏ అడ్డంకులు లేకుండా పోర్టు నిర్మాణం జరిగి వినియోగంలోకి వస్తే దాని అనుబంధ పరిశ్రమలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏర్పడతాయి. మరో వైపు రూ.35 కోట్లతో నౌపడలో ఆర్‌అండ్ఆర్ కాలనీ నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

మూలపేట సముద్ర తీరంలో చేపడుతున్న పోర్టు నిర్మాణ పనులు

ఆ హామీలకు ఆసరా ఎవరు?

మూలపేట పోర్టు నిర్మాణంలో భూ సేకరణ అత్యంత ప్రాధాన్యమైన అంశం. దానిని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అంతా తానై పూర్తిస్థాయిలో భూసేకరణకు మార్గం సుగమం చేశారు. భూసేకరణ సమయంలో ప్రభుత్వం వ్యూహాత్మకంగా సబ్ కలెక్టర్‌ని ఉపయోగించుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో నిర్వాసితులను ఒప్పించి భూసేకరణ చేసే విషయంలో సబ్‌కలెక్టర్ కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో నిర్వాసిత గ్రామాలతో పాటు ఆర్‌ఎన్ఆర్ కాలనీకి 60 ఎకరాలు భూములు ఇచ్చిన నౌపడ రైతులను ఒప్పించారు. అలాగే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉప్పు భూములు, నౌపడ నడి టెక్కలి వరకు రోడ్డు నోటిఫికేషన్‌లో ఉన్న రైతులకు సబ్‌కలెక్టర్ పలు హామీలు ఇచ్చారు. ప్రతి సెంటుకీ నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఉప్పు భూములకు లీజులు ఉన్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నౌపడలో రూ.26 లక్షలు తలగాం బన్నువాడ, రఘునాథపురం, ఇజ్జువరం గ్రామాల్లో అవసరాన్ని బట్టి నష్టపరహారం పెంచుతామని హామీఇచ్చారు. స్థానిక యువతకి ఉపాధి కల్పించేందుకు వారికున్న అర్హతను బట్టి ఉద్యోగాలు ఇస్తానని మాటిచ్చారు. అలాగే నౌపడలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. మూలపేట గ్రామస్తులు భూసేకరణ సమయంలో కీలకమైన అంశాలు లేవనెత్తగా... వాటన్నిటినీ పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే జీడి చెట్లకు మంచి నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో మూలపేటలో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసేందుకు దండోరా వేయించారు. కానీ, అదే రోజు అనూహ్యంగా సబ్ కలెక్టర్‌ను ప్రభుత్వం నంద్యాల జెసి ఉద్యోగోన్నతి కల్పిస్తూ... బదిలీ చేసింది. దీంతో నిర్వాసితుల్లో ఒకసారిగా ఆందోళన నెలకొంది. హామీ ఇచ్చిన అధికారులు బదిలీ కావడంతో ముఖ్యమైన సమస్యలు ఎవరు తీరుస్తారని, ఆ హామీలకు ఆసరాగా ఎవరు నిలబడతారని ప్రశ్నిస్తున్నారు.

మూలపేట పోర్టు పైలాన్

చకచకా పోర్టు నిర్మాణ పనులు

మూలపేట, విష్ణుచక్రం గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించారు. ఆ రెండు గ్రామాలను మూలపేట పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ తమ ఆధీనంలోకి తీసుకొని సివిల్ వర్కులు కాంట్రాక్టు పద్ధతిలో నిర్మిస్తుంది. సముద్ర తీరంలోని చెట్లను తొలగించి ఇసుక దిబ్బలను చదును చేశారు. సిమెంట్, కాంక్రీట్ పనులు చేస్తున్నారు. వాహనాలకు వే బ్రిడ్జిలు నేర్పించారు. గెస్టు రూములు, సెక్యూరిటీ రూములు నిర్మించారు. అలాగే సముద్రంలో 500 మీటర్లు పైగా బ్రేక్ వాటర్ నిర్మాణ పనులు చేశారు. తీరంలో పైలింగ్, ఎర్త్ లెవెలింగ్ పనులు జరుగుతున్నాయి. చుట్టూ సెక్యూరిటీ గార్డులు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి నుంచి పోర్టు అనుసంధాన రోడ్డు కోసం పైలింగ్ వర్కులు జరుగుతున్నాయి.

వర్కర్ల కోసం షెడ్లు నిర్మిస్తున్నారు. రోజుకు వందకు పైగా వాహ నాలతో రాళ్లు, గ్రావెల్స్ తరలిస్తున్నారు. ఇరుకు రోడ్లు భారీ వాహనాలతో దెబ్బతిని పూర్తిగా ధ్వంసమయ్యాయి. వీటికి తాత్కాలిక మరమ్మతులు చేసి ఉపయోగిస్తున్నారు. దీంతో పోర్టు ప్రాంతంలో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.

అందని పూర్తిస్థాయి నష్ట పరిహారం

మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో మొత్తం 594 మందికి ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం (పిడిఎఫ్)లుగా గుర్తించారు. వీటిలో దాదాపు 95 శాతం వరకు చెల్లింపులు జరిగాయి. అయితే అధికారులు హడావిడిగా రికార్డులు నమోదు చేయడంతో పది మంది వరకు ఇప్పటికీ పిడిఎఫ్‌లో అందలేదు. మరో 18 మంది వరకు వలసలు వెళ్లిపోవడంతో సరైన రికార్డులు అందజేయలేక పిడిఎఫ్‌లో ఇంకా అందలేదు. వ్యవసాయ భూములకు ఎకరాకు రూ.25 లక్షలు చొప్పున అందజేసి 320 ఎకరాల వరకు సేకరించారు. దీనిలో 30 మంది ఇంతవరకు భూములు అప్పగించలేదు. మరో 10 శాతం మందికి నష్టపరిహారం అందించేందుకు అవార్డులు సిద్ధమయ్యాయి. పశువులశాలలకు రూ.25 వేలు అందజేస్తామన్న నష్ట పరిహారం ఇంకా అందలేదు. జీడి, మామిడి చెట్లకు రూ. 5 వేలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు రూ.2,150 ఇస్తామంటున్నారు. అదీ స్పష్టమైన హామీ లేదు. ఆర్‌అండ్ఆర్ కాలనీలో ఇంకా రోడ్లు లేఅవుట్‌ను గుర్తించకుండానే లాటరీ పద్ధతిలో ఇళ్ల స్థలాల కేటాయించాలని అధికారులు చూస్తున్నారు. దీనిపై నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో ఆర్‌అండ్ఆర్ కాలనీ నిర్మాణం చేసిన తర్వాతే ప్లాట్లను పిడిఎఫ్ వరుస క్రమంలో పంపకాలు జరపాలని కోరుతున్నారు. ఆర్‌అండ్ఆర్ కాలనీ సిద్ధమైన తర్వాత ఆ రెండు గ్రామాలను ఖాళీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు. కనుక ఇంటి నిర్మాణాలకు విలువ కట్టి నష్టపరిహారం చెల్లించేందుకు ఇంకా సమయం పడుతుంది.

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న సిఎం జగన్ (ఫైల్)

రైతాంగానికి తీరని అన్యాయం

సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా ప్రజలు ఎక్కువ శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అన్నారు. 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. జిల్లా సమగ్రాబివృద్ధి ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓవైపు సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం, ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండించే జిల్లాలో శ్రీకాకు ళం ఒకటని, ఇక్కడ వర్షాలు పడితే తప్ప సాగుకు నోచుకోని పరిస్థితి ఉందని అన్నారు. ఏటా సాగు విస్తీర్ణం తగ్గుతోందన్నారు. వంశధార, నాగావళి నది జలాలను వినియో గించుకోవడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ఎప్పుడో నిర్మించిన ప్రాజెక్టులపై రైతాంగం ఆధారపడాల్సి

వస్తోందన్నారు. గొట్టాబ్యారేజి, నారాయణ పురం ఆనకట్ట మినహా రైతాంగానికి పూర్తిస్థాయిలో నీరందించే పరిస్థితి లేదన్నారు. సకాలంలో వర్షాలు కురిస్తే అన్ని కష్టాలను నెగ్గుకొని వరినాట్లు వేస్తే... ఆ తర్వాత పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైఫరీత్యాలు వల్ల తీరని నష్టం వాటిల్లుతుందని అన్నారు. అన్ని కష్టాలను అధిగమించి శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించడం లేదన్నారు. తడి, పొడి పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.

(మిగతా 13లో)

రైతాంగానికి తీరని అన్యాయం

(12వ పేజీ తరువాయి)

పేరుకే ఆర్‌బికెలు ఉన్నా... మిల్లర్లు నిర్ణయించిన ధరకే ధాన్యం కొంటున్నారని అన్నారు. వ్యవసాయ పెట్టబడులు అధిగమించి పండించిన పంటలను నష్టాలకు అమ్ముకుని రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలదీ అదే పరిస్థితి ఉందన్నారు. కంచిలి కేంద్రంగా ఉన్న కొబ్బరి మార్కెట్, పలాస కేంద్రంగా ఉన్న జీడి పరిశ్రమల యాజమానులే అక్కడి పంటలకు ధరలను నిర్ణయించి పెట్టుబడి కూడా దక్కకుండా చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో పండించే ఉత్పత్తులను సైతం దళారుల చేతిలో పడి గిట్టుబాటు ధర అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. వంశధార, ఆఫ్‌షోర్ నిర్మాణం, నదుల అనుసంధానం, మత్స్యకారులకు జెట్టీలను, హార్బర్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. మరోవైపు సంక్షేమం పేరుతో అభివృద్ధిని పట్టించుకోవడంలేదని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

ప్రకృతి సిగలో సిక్కోలు సోయగాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పేదల ఊటీగా పిలిచే సిక్కోలు ప్రకృతి సోయగాలకు నెలవు. సుదీర్ఘ సముద్ర తీరం... క్రీస్తు పూర్వం నాటి ఘన చరిత్ర... అతి ప్రాచీన, అరుదైన దేవాలయాలు.. బౌద్ధారామ క్షేత్రాలు... అపార ప్రకృతి వనరులు... ఇవీ శ్రీకాకుళం జిల్లా స్వరూపం.

నాగావళి, వంశధార, మహేంద్రతనయ, బహుదా నదుల సాగర సంగమ ప్రదేశాలు... కోనసీమను తలపించే ఉద్దానం... ఇలా చెప్పుకుంటూ పోతే సిక్కోలు సిగలో ఎన్నో.. మరెన్నో...

ఉద్దానం.. మరో కోనసీమ

శ్రీకాకుళానికి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న కవిటి ఉద్దాన ప్రాంతం మరో కోనసీమ. దట్టమైన జీడిమామిడి, కొబ్బరి తోటలతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉంది. అందమైన ఉద్యానవనంగా ఈ ప్రాంతం ఉండడంతో క్రమంగా ఉద్దానంగా రూపాంతరం చెందింది. పనస, ఇతర పండ్ల తోటలు ఉద్దానంలో చాలా ఎక్కువ.

విదేశీపక్షుల విడిది కేంద్రం.. తేలినీలాపురం

తేలినీలాపురం పేరు చెప్తేనే ముందుగా గుర్తుకొచ్చేవి సైబీరియా పక్షులు. ఫెలికాన్, పెయింటెడ్, స్టార్క్స్ జాతి పక్షులు 12 వేల మైళ్ల దాటి ఏటా సెప్టెంబరులో ఇక్కడకు చేరుకుంటాయి. ఇక్కడే గుడ్లు పెట్టి, పొదిగాక పెద్దయిన పిల్లలతో కలిసి తిరిగి స్వస్థలానికి వెళ్లిపోతాయి.

పరిఢవిల్లిన చారిత్రక సంపద

సిక్కోలు పేరు చెప్తే ముందుగా గుర్తుకొచ్చే చారిత్రక ప్రదేశాలు శాలిహుండం, దంతపురి. బౌద్ధమతం జిల్లాలో ఎంతగా పరిఢవిల్లిందో ఈ ప్రాంతాల్లో జరిపిన తవ్వకాల్లో లభించిన పురాతన సంపదే చాటిచెప్తోంది. జిల్లాలో శతాబ్దాల పాటు బౌద్ధమతం భాసిల్లిందనడానికి చారిత్రక ఆధారాలు ఎన్నో ఉన్నాయి. ఒక్క బౌద్ధమతమే కాదు... జైనమతానికి సంబంధించిన పురాతన విగ్రహాలకూ సిక్కోలు నిలయం.

దంతపురి

శ్రీకాకుళానికి 21 కిలోమీటర్ల దూరంలో ఆలికాం-బత్తిలి రహదారి నుంచి రొట్టవలస గ్రామానికి తూర్పు దిశలో ఉన్న కోట ప్రాంతాన్ని దంతపురి, దంతవరపుకోట పేర్లతో పిలుస్తారు. ప్రాచీన కళింగ సామ్రాజ్యానికి రాజధానిగా వెలుగొందిన దంతపురికి ఘన చరిత్ర ఉంది. సుమారు 500 ఎకరాల విస్తీర్ణం చుట్టూ 50 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు కలిగిన మట్టి గోడలు ఆనాటి కోటకు ఆనవాళ్లుగా ఇప్పటికీ ఉన్నాయి. దంతపురానికి అనుబంధంగా మూడు కోటలు, ఒక దుర్గం ఉండేవని చెప్తారు. కోటలున్న స్థానంలో నిర్మించిన గ్రామాలనే కొత్తకోట, ధనుకోట, పెద్దకోటగా పిలుస్తున్నారని చెప్తారు. కరకవలసలోని దుర్గంలో ఇప్పటికీ ప్రతిఏటా ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. దంతవరపు కోటకు ఎనిమిది ద్వారాలు ఉండేవని, ఆ ప్రాంతాల్లోనే కాలక్రమేణా రావివలస, రొట్టవలస, అవతారబాద్, మునగవలస, చిన్నపాలెం, పెద్దపాలెం, పాలవలస, కొండవలస గ్రామాలు వెలిశాయి. రైతులు బావి తవ్వినప్పుడు రకరకాలైన కూజాలు, మట్టిపాత్రలు, మెరిసే నలుపు, ఎరుపు రంగు పెంకులు, మట్టిపూసలు, బంగారు ఆభరణాలు లభించాయి.

బుద్ధుని దంతం ఉన్న ప్రాంతం కనుక దంతపురి అనే పేరు వచ్చిందని చరిత్రకారులు చెప్తున్నారు. ఈ ప్రాంతంలో జైన మతమూ వర్ధిల్లినట్లు ఆధారాలున్నాయి. ఇక్కడ ఒకప్పుడు బౌద్ధమతం పరిఢవిల్లిందనడానికి సాక్ష్యంగా బౌద్ధ స్థూపాలు బయటపడ్డాయి. 2010లో పలువురు బౌద్ధ భిక్షువులు ఈ ప్రాంతాన్ని సందర్శించి బౌద్ధులకు చెందిన పవిత్ర ప్రదేశంగా దంతపురిని పేర్కొనడం దీని ప్రాముఖ్యతకు నిలువెత్తు నిదర్శనం.

సాగరతీరం... కళింగ పట్నం

శ్రీకాకుళం పట్టణానికి 25 కిలోమీటర్ల దూరంలో గార మండలంలో కళింగపట్టణం ఉంది. ఇది తీరప్రాంత పట్టణం. కళింగపట్టణం అంటేనే అందమైన బీచ్, లైట్‌హౌస్ మదిలో మెదులుతాయి. కళింగపట్టణానికి కిలోమీటరు దూరంలో షేక్‌మదీనా దర్గా ఉంది. ఇక్కడ హిందువులు, ముస్లిములు పూజలు చేస్తూ సర్వమత సహనానికి ప్రతీకగా నిలుస్తున్నారు. ఈస్టిండియా కంపెనీ పాలనా కాలంలో ఇక్కడ మైనర్ పోర్టు ఉండేది.

ప్రకృతి అందాల సోయగం.. బారువ తీరం

జిల్లాలో సువిశాలమైన ఇసుక తిన్నెలు కలిగిన బారువా తీరం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. రెండో ప్రపంచయుద్ధానికి ముందు ఇక్కడ ఓడరేవు ఉండేది. ఎన్నో ఆలయాలు ఉండేవి. కనుచూపుమేర ఇసుక తిన్నెలతో ప్రకృతి పిండారబోసినట్లు ఉంటుంది. సముద్ర స్నానానికి ఇది అనువైన ప్రాంతం. మహేంద్రతనయ నది సాగర సంగమంతోపాటు ఏపుగా ఎదిగిన కొబ్బరితోటలు ప్రకృతి శోభకు ప్రత్యేక అందాన్నిస్తుంటాయి. బారువలో కోటిలింగేశ్వర, జనార్దన, జగన్నాథ ఆలయాలతో పాటు మరో పది దేవాలయాలున్నాయి. సముద్రతీరంలో పంచాయతీరాజ్ అతిథిగృహంతో పాటు పర్యాటక కాటేజీలున్నాయి. కార్తీకమాసంలో సముద్ర స్నానాల కోసం ఇక్కడకు పలు ప్రాంతాల నుంచి వేలాది మంది వస్తుంటారు.

మొగదలపాడు బీచ్

శ్రీకాకుళం పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో గార మండలంలో ఉన్న మొగదలపాడు బీచ్ సందర్శకులను ఎక్కువగా ఆకర్షిస్తోంది. రెండు దశాబ్దాల కిందట సముద్రంలోకి నిర్మించిన పొడవాటి వంతెన ప్రత్యేక ఆకర్షణగా ఉంటూ సందర్శకులను కనువిందు చేస్తోంది. తీరం నుంచి సుమారు 200 మీటర్ల పొడవునా ఈ వంతెన ఉంది. కార్తీకమాసంలో వేలాది మంది కుటుంబాలతో సహా ఇక్కడకు వచ్చి వన భోజనాలు చేస్తుంటారు. ఉవ్వెత్తున ఎగిసిపడిన సముద్రపు అలలు వంతెన స్తంభాన్ని తాకుతూ పర్యాటకులను పరవశింప చేస్తుంటాయి. విశ్రాంతి గృహాలు లేకపోయినా ఇక్కడున్న సరుగుడు, జీడితోటలు సందర్శకులను సేదతీరేందుకు నీడనిస్తున్నాయి.

భావనపాడు బీచ్

సంతబొమ్మాళి మండలం భావనపాడు బీచ్ పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక్కడ నిర్మాణంలో నిలిచిపోయిన ఫిషింగ్ హార్బర్ సందర్శకులకు సేదతీరేందుకు అనువుగా ఉంటుంది. సముద్రం లోపలి భాగానికి డ్రెడ్జింగ్ కోసం వేసిన రాతిగట్టు పర్యాటకులను ఆకట్టుకుంటుంది. తీరం వెంబడి ఉన్న జీడిమామిడి తోటలు ప్రత్యేక అందాలతో ఉంటాయి.

శాలిహుండం

శ్రీకాకుళం పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో గార మండలంలోని శ్వేతపర్వతంపై ఉన్న పవిత్ర బౌద్ధ యాత్రా స్థలం శాలిహుండం. శాలిహుండం అంటే ధాన్యం గాదె అని అర్థం. బౌద్ధ భిక్షువులు ఆహారధాన్యాలను నిల్వ చేసుకునే కేంద్రంగా శాలిహుండం ఉండడంతో ఈ పేరు వచ్చిందని చెప్తారు. కళింగ రాజుల కాలంలో బౌద్ధమతం ఈ ప్రాంతంలో వ్యాప్తి చెందిందనడానికి శాలిహుండం ఒక నిదర్శనం. ఇక్కడ పలు విలువైన విగ్రహాలు, బౌద్ధ స్థూపం, బౌద్ధ చైత్యం బయటపడ్డాయి. పురావస్తుశాఖ వాటిని భద్రపరచడానికి చిన్న మ్యూజియంను ఏర్పాటు చేసింది. ఈ శాలిహుండం కొండ పక్కగా వంశధార నది ప్రవహిస్తుంది. వంశధార నది కళింగపట్టణం వద్ద బంగాళాఖాతంలో కలిసే దృశ్యం ఇక్కడ్నుంచి చూస్తే లీలగా కనిపిస్తుంది.

బౌద్ధమత వ్యాప్తి కేంద్రంగా, బౌద్ధ సంస్కృతికి నిలయంగా శాలిహుండం పేరుగాంచింది. ఇక్కడ బౌద్ధమతానికి సంబంధించిన ఎన్నో అవశేషాలు ఇప్పటికీ మిగిలి ఉన్నాయి. 50 ఏళ్ల కిందట జరిపిన తవ్వకాల్లో అపురూపమైన శిల్ప సంపద, చారిత్రక అవశేషాలు బయటపడ్డాయి. బౌద్ధ విగ్రహాలు, స్థూపాలు, మహా చైత్యం, భిక్షువులు వాడే పాత్రల నమూనాలతో పాటు మూడు తలలు, ఆరు చేతులు గల ఛాయాదేవి విగ్రహం, మరీచి, మంజుశ్రీ, జంబాల, జడధారిణి, తార విగ్రహాలు లభించాయి.

బౌద్ధ స్థూపాలు

ఈ ప్రాంతాల్లో పురాతత్వశాఖ జరిపిన తవ్వకాల్లో మూడు బౌద్ధ స్థూపాలు బయటపడ్డాయి. ఇంకా తవ్వకాలు చేపడితే మహా స్థూపం బయటపడుతుందని, అదే జరిగితే దంతపురికి ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. 2002 జూన్ పదో తేదీ నుంచి మూడు రోజుల పాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహించారు. అప్పట్లో కోట మధ్య ప్రాంతంలో బుద్ధుని ఏకశిల విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

శాలిహుండం కొండపైన గుర్తించిన బుద్ధుని విగ్రహం

దేవతల రాతి విగ్రహాలు

దంతపురిలో పలు దేవతల రాతి విగ్రహాలున్నాయి. నడుం వరకూ విరిగి ఉన్న విగ్రహం చాముండేశ్వరిదని స్థానికులు చెప్తున్నారు. కంఠాభరణం, దండాభరణం, కపాలాలతో కనిపిస్తున్న ఇలాంటి రాతి విగ్రహం రాష్ట్రంలో మరెక్కడా లేదని పురావస్తుశాఖ అధికారులు పేర్కొన్నారు. అష్ట భుజాలతో కంఠాభరణాలు, కర్ణాభరణాలు, కాళ్లు చేతులకు కడియాలున్నట్లు కనిపిస్తున్న విగ్రహం మహిషాసురమర్ధనిగా గుర్తించారు.

ప్రాచీన ఆలయాలకు పుట్టినిల్లు సిక్కోలు

అతి ప్రాచీన, అత్యంత అరుదైన దేవాలయాలకు సిక్కోలు పుట్టినిల్లు. ప్రభాతవేళ భానుడి లేలేత కిరణాలు ఆదిత్యుని తాకే ఏకైక సూర్య దేవాలయం అరసవల్లి. దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు ధ్వజస్తంభాలను కలిగి ఉన్న శ్రీకూర్మనాథ క్షేత్రం. దేశంలోనే ముఖాకృతి కలిగిన ఏకైక ఆలయం శ్రీముఖలింగం. ఈ ఆలయాల్లో కుడ్య చిత్రాలు, శిల్పకళా సౌందర్యాన్ని చూసి తీరాల్సిందే. శ్రీముఖలింగంలో ఆనాడే అత్యంత సూక్ష్మస్థాయిలో శిల్పాలను చెక్కిన తీరు మహాద్భుతం.

అరసవల్లి

శ్రీకాకుళం పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో శ్రీ ఉషాపద్మినిఛాయా సమేత శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయం ఉంది. భారతదేశంలోనే అరసవల్లి ఏకైక సూర్యదేవాలయంగా ప్రసిద్ధి చెందింది. దేవాలయం పక్కనున్న సూర్యగుండాన్ని 11వ శతాబ్దంలో తవ్వినట్లు చెప్తారు. ఈ దేవాలయాన్ని గంగరాజులు నిర్మించి పోషించారు. ఆదిత్యుని ఆలయంలోనే ఐదు ద్వారాల నుంచి ఏటా రెండు పర్యాయాలు మార్చి తొమ్మిదో తేదీ నుంచి 12వ తేదీ వరకు... అక్టోబరు 1, 2, 3 తేదీల్లో ఉదయం సూర్య కిరణాలు నేరుగా ఆదిత్యుని తాకడం విశేషం.

శ్రీముఖలింగం

శ్రీకాకుళానికి 48 కిలోమీటర్ల దూరంలో వంశధార నదీ తీరాన జలుమూరు మండలంలో శ్రీముఖలింగం ఉంది. దేశంలో మరెక్కడా శివలింగానికి ముఖాకృతి ఉండదు. శ్రీముఖలింగేశ్వరునికి ముఖాకృతి ఉండడం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఆలయాన్ని 'దక్షణ కాశీ'గా పేర్కొంటారు. అత్యంత ప్రాచీన చరిత్ర ఈ క్షేత్రం సొంతం. ఇక్కడ సోమేశ్వరాలయం, భీమేశ్వరాలయం, మధుకేశ్వరాలయాలను క్రీస్తుశకం 573లో పూర్వగంగావంశానికి చెందిన హస్తివర్మ నిర్మించినట్లు చెప్తారు. మధుకేశ్వర, భీమేశ్వరాలయాలు తూర్పు చాళక్యుల వాస్తు శాస్త్రానికి నిదర్శనంగా నిలుస్తాయి. గోడలపై పుష్పాలు, లతలు, కుంభలతలు, ఆంధ్రుల, పల్లవ, చాళుక్య కాలానికి చెందినవి. ఆనాడే అత్యంత సూక్ష్మస్థాయిలోనే శిల్పాలను చెక్కిన తీరు మహాద్భుతం. మధుకేశ్వరాలయంలో లభించిన ప్రాచీన శాసనాలు వందకు పైగా ఉన్నాయి. అన్నీ నంది, నాగరిలిపికి చెందనవి. అనంతవర్మ చోడగాంగదేవుడు మధుకేశునికిచ్చినట్లు ఆ శాసనంలో ఉంది. శ్రీముఖలింగంలో మహాశివరాత్రి రోజున మూడు రోజుల పాటు యాత్ర నిర్వహిస్తారు.

శ్రీకూర్మం

శ్రీకాకుళం పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో గార మండలంలోని శ్రీకూర్మంలో శ్రీకూర్మనాథుని ఆలయం ఉంది. కూర్మనాథుని దేవాలయం దేశంలో మరెక్కడా లేదు. ఎక్కడా లేని విధంగా రెండు ధ్వజస్తంభాలను కలిగి ఉండడం విశేషం. ఆలయాన్ని చైత్యశకం 453 సంవత్సరంలో స్థాపించినట్లు ఒక శిలాఫలకం లభించింది. దేవాలయ మండపంలో 24 నల్లరాతి ఏకశిలా స్తంభాలున్నాయి. ఏ ఒక్క స్తంభంతోనూ మరో స్తంభం పోలిక ఉండకపోవడం ఇక్కడ విశేషం. వీటిపై చెక్కిన శిల్పకళా సౌందర్యం చూసి తీరాల్సిందే. తూర్పు దిశనున్న స్తంభాలపై అశ్వరాయసింగారి శాసనం ఉంది. దీన్ని క్రీస్తుశకం 1727లో రాసినట్లు తెలుస్తోంది. ఆస్థాన మండపం ఎడమ పక్కన 'దేవరహస్యం' అని పిలువబడే భూగుహ ఉంది. దేవాలయ గోడలపై ఆకుపసర్లతో తీర్చిదిద్దిన కుడ్య చిత్రాలున్నాయి. ఇవి సుమారు 500 సంవత్సరాలు నాటివని చెప్తారు. ఇవి నేటికీ చెక్కుచెదరకుండా ఉండడం విశేషం.

జగతిమెట్టలో పురావస్తుశాఖ తవ్వకాల్లో బయల్పడ్డ బౌద్ధుల నివాసాలు

జగతిమెట్టలో ఆధారాలు

పోలాకి మండలం దుబ్బకవానిపేట సమీపంలోని జగతిమెట్ట వద్ద బౌద్ధమత ఆధారాలు లభించాయి. శాలిహుండం స్థావరంగా చేసుకుని కొందరు మత ప్రచారం కోసం జగతిమెట్టకు వెళ్ళారు. అక్కడ వంటలు చేసుకుని ఉండేవారని చెప్పారు. అప్పటి వంట గదులు నేటికీ ఉన్నాయి. వంటపాత్రలూ బయటపడ్డాయి. అప్పటి స్నానవాటికలు ప్రస్తుతం చెరువులుగా మిగిలాయి.

బౌద్ధ, జైన, శైవ మతాల సంగమం

శ్రీకాకుళానికి 13 కిలోమీటర్ల దూరంలో ఆమదాలవలస వద్ద ఉన్న సంగమేశ్వర ఆలయం బౌద్ధ, జైన, శైవ మతాల సంగమానికి గుర్తుగా నిలుస్తోంది. సంగమేశ్వర ఆలయం ఉన్న కొండను శిలాథ పర్వతమని పిలుస్తారు. ఆలయ ముఖద్వారం వద్ద ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. కొండపై జైనుల విగ్రహాలు మరో రెండున్నాయి. సంక్రాంతి సమయంలో మూడు రోజుల పాటు ఇక్కడ జాతర నిర్వహిస్తారు.

పాండవుల మెట్ట

శ్రీకాకుళానికి 14 కిలోమీటర్ల దూరంలో ఆమదాలవలస వద్ద ఉన్న పాండవులమెట్టకు చారిత్రక ప్రాధాన్యత ఉంది. అలికాం-బత్తిలి రోడ్డును ఆనుకుని ఉన్న ఈ మెట్టపై జైన మత ఆనవాళ్లు ఉన్నాయి. క్రీస్తుపూర్వం 5, 4 శతాబ్దాల్లో జైన మతస్తులు ఇక్కడ జీవనం సాగించినట్లు తెలుస్తోంది. మెట్ట పైభాగంలో రాతిపరుపులు ఉన్నాయి. ఇంత పెద్ద రాతిపరుపులు ఇంగ్లాండ్ దేశంలో 'లవ్‌బరి' ప్రాంతంలో తప్ప మరెక్కడా లేవని పురావస్తు పరిశోధకులు చెప్తున్నారు. ఆ పరుపుల కింద క్రీస్తుపూర్వం నివాసమున్న ఆదివాసులు పూజించిన ప్రార్థనా మందిరాల ఆనవాళ్లు కూడా ఉన్నాయి.



ఐటిడిఎ కార్యరూపం దాల్చేదెప్పుడో..?

- **జిల్లా విభజనతో ఐటిడిఎకు నోచని సిక్కోలు గిరిజనులు**
- **గతేడాది నవంబరులో గిరిజన సలహా మండలి తీర్మానం**
- **ఏర్పాట్లపై కనీస కదలిక లేని వైనం**
- **సమస్యలు పరిష్కారం కాక ఆదివాసీల ఇబ్బందులు**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాల విభజన తర్వాత శ్రీకాకుళానికి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) లేకుండా పోయింది. ఆదివాసీలకు ఉమ్మడి జిల్లాలో ఉన్న సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాకు తరలిపోయింది. సీతంపేట ఐటిడిఎ ఎప్పటిమాదిరిగానే తన పరిధిలోని మండలాలకు సేవలందిస్తుందని ప్రభుత్వం చెప్పినా, జిల్లాలోని ఐటిడిఎ పరిధిలోని సబ్‌ప్లాన్ మండలాలు, గిరిజన ప్రభావిత మండలాల ఆదివాసీలను పట్టించుకునే వారే కరువయ్యారు. జిల్లాకు కొత్తగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని గిరిజనులు పలురూపాల్లో ఆందోళనలు చేసిన నేపథ్యంలో జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటుకు గత నెల నవంబరులో విజయవాడలో నిర్వహించిన గిరిజన సలహా మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దాదాపు తొమ్మిది నెలలు కావస్తున్నా, అందుకు సంబంధించిన ఏర్పాట్లపై కనీసం కదలిక కనిపించడం లేదు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు జిల్లాలో సీతంపేట ఐటిడిఎ కేంద్రంగా గిరిజనులకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేవి. ఆదివాసీల సమస్యలూ పరిష్కారమయ్యేవి. సీతంపేట ఐటిడిఎ పరిధిలో సీతంపేట, కొత్తూరు, హిరమండలం, భామిని, పాతపట్నం, మెళియాపుట్టి, మందస తదితర ఏడు మండలాలు ఉండేవి. వీటితోపాటు మరో 13 మండలాల్లో గిరిజన ప్రభావిత మండలాలు ఉండేవి. ఇందులో 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు రెండు లక్షల వరకు జనాభా ఉండేది. జిల్లాల పునర్విభజన తర్వాత శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, భామిని మినహా మెజార్టీ మండలాలు జిల్లాలోనే ఉన్నాయి. ఐటిడిఎ పరిధిలోని మిగిలిన 16 మండలాల్లో 1.60 లక్షల మంది జనాభా ఉన్నారు. సీతంపేట ఐటిడిఎ మన్యం జిల్లాలకు వెళ్లిన తర్వాత జిల్లాలో 32 ఆశ్రమ పాఠశాల 10 పోస్టుమెట్రిక్ హాస్టల్ 60 జిపిఎస్ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. గిరిజనులు చేస్తున్న పోడు వ్యవసాయనికి హక్కు పత్రాలు, ఐటిడిఎ నుంచి రాయితీ రుణాలు, విద్య, వైద్యానికి దూరమయ్యామన్న ఆందోళన ఆదివాసులను వెంటాడుతోంది. జిల్లాల పునర్విభజన జరిగిన నాటి నుంచి జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలంటూ ఎపి గిరిజన సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ విడివిడిగా చేపట్టిన ఆందోళనల్లో గిరిజనులు తమ నిరసనను తెలిపారు.

మెళియాపుట్టి : రోడ్డు సౌకర్యం లేక వాహనం రాకపోవడంతో కాలినడకన వెళ్తున్న గర్భిణి (ఫైల్)

రెండింటికీ చెడ్డ రేవడిలా జిల్లా గిరిజనులు

సీతంపేట కేంద్రంగా పనిచేస్తున్న ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండడంతో జిల్లాకు చెందిన గిరిజనులు రెండింటికీ చెడ్డ రేవడిలా మారారు. గిరిజన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమల్లోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఐటిడిఎకు సంబంధించి నిర్ణయాలు అమలు చేసే వ్యవస్థ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండడంతో, ఇక్కడి గిరిజనులకు తలెత్తిన ఏ సమస్యనూ జిల్లా కలెక్టర్ పరిష్కరించే పరిస్థితి ఉండడం లేదు. పార్వతీపురం మన్యం జిల్లాలోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గిరిజనుల గ్రామాల్లో సందర్శనకు ఐటిడిఎ పిఒ కల్పన వస్తున్నా పెద్దగా ఫలితం కనిపించడం లేదు. జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాలను జిల్లా కలెక్టర్ సందర్శించినా, గిరిజనుల వినతులను అక్కడకే పంపాల్సి ఉంటుంది తప్ప సొంతంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది.

నిర్ణయంలో ఎందుకో జాప్యం?

సీతంపేట తర్వాత మెళియాపుట్టిలో అత్యధిక గిరిజన జనాభా ఉంది. ఏజెన్సీ పరిధిలో ఉన్న అన్ని మండలాలకు కేంద్ర బిందువుగా ఉందని గిరిజన, ఆదివాసీ సంఘాలు చెప్తున్నాయి. భవనాల నిర్మాణాలకు 80 ఎకరాల వరకు ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నటు తెలుస్తోంది. మెళియాపుట్టిలో ఐటిడిఎ కేంద్రంగా ఏర్పాటుకు సానుకూల అంశాలు ఉన్నందున ఇక్కడ ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. జిల్లాకు పలు ప్రాజెక్టులను మంజూరు చేసిన ప్రభుత్వం గిరిజనుల దగ్గరకొచ్చేసరికి మాత్రం స్పందించడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశంపై వెంటనే ఒక నిర్ణయం తీసుకుంటే గిరిజనుల సమస్యలు కొంతవరకైనా తీరుతాయని అంతా భావిస్తున్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి
42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
✦Wallpapers
✦Artficial Grass
✦3D & 5D Customized Wallpapers
✦Embossing Wallpapers
✦Curtains & Blinds
✦Vinyl & Wooden Flooring
ప్రొ॥ కె.బాలకృష్ణ
DREAM WALLPAPERS
Girl's High School Opp.,
Women's College Road,Srikakulam - 532001,
Cell : 9502078804, 9705758611, 9652717102

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43rd Anniversary
పేద, బడుగు, బలహీన వర్గాల
అభ్యున్నతికి పాటుపడుతున్న
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...
బి.శాంతి యం.ఎ.,
రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్,
శ్రీకాకుళం డివిజన్.


Happy Anniversary
DOCTOR
DOG ANIMAL
HOSPITAL
ECG ⋆ DENTAL SCALING ⋆ BLOOD TESTS ⋆ INPATIENT
⋆ దీర్ఘకాలిక చర్మవ్యాధులకు చికిత్స ⋆ ల్యాబ్ సౌకర్యం కలదు.
⋆ Dog Boarding (A/c. & Non A/c.)
డాక్టర్ గారి పర్యవేక్షణలో వసతి సౌకర్యం కలదు
Dr.R. Hemanth Kumar, M.V.Sc
Old ACB Office Road, Gonti Street, Near Vijay Harsha Thalli Pillala Hospital,
Visakha B Colony, SRIKAKULAM.
Cell: 9490302568, 8309051293

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా
దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43rd Anniversary
శ్రీకేశ్ బి లాఠ్కర్ గారు
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం
శ్రీ కె.జాన్ సుధాకర్
పర్యవేక్షక ఇంజనీర్, రోడ్లు మరియు భవనాల శాఖ,
శ్రీకాకుళం జిల్లా
ఎస్.రవి నాయక్, M.Tech
కార్యనిర్వాహక ఇంజనీర్
(రు॥భ॥) డివిజన్, శ్రీకాకుళం
ఆర్.గణపతిరావు
ఉప కార్యనిర్వాహక ఇంజనీర్
(రు॥భ) సబ్‌డివిజన్, శ్రీకాకుళం
I.V.S.జగన్నాథం
ఉపకార్యనిర్వాహక ఇంజనీరు
(రు॥భ) సబ్ డివిజన్, ఆమదాలవలస
ఎం.ఎల్.వి.సాగర్
ఉపకార్యనిర్వాహక ఇంజనీరు
(రు॥భ) సబ్ డివిజన్, హిరమండలం
ఎఇలు, జెఇలు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది
రహదారులు, భవనములు శాఖ - శ్రీకాకుళం జిల్లా

23 Years of Excellence in CREATING ENGINEERS
REVEALING THE PAST. CHALLENGING THE FUTURE
For Admissions Contact
9246657908
9246657913
www.adityatekkali.edu.in
An Autonomous Institution
aitam
ADITYA INSTITUTE OF
TECHNOLOGY AND MANAGEMENT
BEST
PLACEMENTS
1200+
Make it Real
AT AITAM.
B.Tech
ECE | CSE | CSE (AI & ML)
CSE (DATA SCIENCE) | EEE | MEC
INF | CIV
M.Tech
VLSI | CSE | PED
THERMAL ENGINEERING
STRUCTURAL ENGINEERING
MBA
Diploma
AITAM
TEKKALI - 532 201
Srikakulam Dist., AP
Tel: 94401 95534
Counseling Code
ADIT
NAAC A+
All UG Courses
are Accredited
by NBA
Under Tier - I
SIRO
Scientific and Industrial Research Organisation